జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం


WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 25 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com





# నిద్రలోనే సజీవ దహనం

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం

## కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం

## 19 మంది సజీవ దహనం.. ప్రమాద స్థలంలో హాహాకారాలు

### బస్ ప్రమాద దుర్ఘటన..

### 16 బృందాలతో దర్యాప్తు

- మృతుల్లో ఏపీ, తెలంగాణ నుంచి ఆరుగురు
- ఒడిశా, బిహార్ నుంచి ఒక్కొక్కరు, తమిళనాడు, కర్ణాటక నుంచి ఇద్దరు
- ఒకరిని గుర్తించాల్సి ఉంది
- హోం మంత్రి అనిత



**కర్నూలు**

కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. ఈ కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44పై ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 41 మంది ప్రయాణికులు కలిపి మొత్తం 43 మంది ఉన్నారు. వీరిలో 19 మంది సజీవ దహనం కాగా.. 22 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు. డ్రైవర్లలో ఒకరు పరారవగా.. మరొకరు పోలీసుల అదుపులో ఉన్నారు. బస్సు బైక్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు ఢీకొన్న తర్వాత ద్విచక్రవాహనదారుడు కిందపడిపోయాడు. బైక్ మాత్రం బస్సు కిందకు చొచ్చుకుపోయింది. ఆ సమయంలో బైక్‌లోని పెట్రోల్ లీక్ అవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో - మిగతా3లో



### భారత్ తరహాలో ఆఫ్ఘనిస్తాన్ చర్యలు

- కాబుల్ నదిపై డ్యామ్‌ల నిర్మాణం
- పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకున్న విషయం తెలిసిందే.
- ప్రస్తుతం పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తల పరిస్థితులు
- కునార్ నదిపై వీలైనంత త్వరగా డ్యామ్‌ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారు



### నీతీశ్ కుమార్ నాయకత్వంలో అన్ని రికార్డులను బ్రేక్ చేస్తుంది

- యువతకు సాధికారత కల్పించడమే మా కూటమి ప్రాధాన్యం
- ఫెస్టివల్ సీజన్‌లో ఆఫర్ లెటర్స్ అందుకోవడం వేడుకలను రెట్టింపు చేస్తుంది
- ఈ రోజు 51 వేల మంది యువత ఆ ఆనందాన్ని పొందుతున్నారు
- ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన మోదీ



### ఉగ్ర నిరోధక చట్టాలను దుర్వినియోగం చేస్తున్న పాక్

- మానవహక్కుల సంస్థ 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' ఆందోళన
- 1997 ఉగ్రవాద నిరోధక చట్టం కింద బలోచ్‌కు చెందిన 32 మందిని పాక్ తన వాచ్‌లిస్ట్‌లో చేర్చడాన్ని తప్పుబట్టింది.
- ప్రత్యేక దేశం కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న బలోచ్ ప్రజలను పాక్ ఉగ్రవాదులుగా చిత్రీకరిస్తోంది

## అడవుల ఆక్రమణలకు పాల్పడితే

# కఠిన చర్యలు

- పవన్ కళ్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్
- అడవుల ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోం
- శేషాచలం అడవుల్లో ఎర్రచందనం విత్తనాలు చల్లించేందుకు ప్రణాళిక చేస్తున్నాం
- దేశ అవసరాలకు తగిన కలపని ఏపీ నుంచి అందిద్దాం




**కృష్ణా**

అటవీ శాఖ సిబ్బంది భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అడవుల ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం కృష్ణా జిల్లాలోని కొండపావులూరులోని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆవరణలో అటవీ శాఖ అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్ షాపు నిర్వహించారు. ఈ వర్క్‌షాపుకి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. - మిగతా3లో

### విద్యారంగంలో వరల్డ్ క్లాసు వసతులు కల్పిస్తాం

# పెట్టుబడులు పెట్టండి

- ఏపీలో వరల్డ్ క్లాస్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా విప్లవాత్మక సంస్కరణలు
- విద్యార్థులను భవిష్యత్ నైపుణ్యాలకు సిద్ధం చేసేందుకు లీప్ విధానం
- మెల్‌బోర్న్ ఎడ్యుకేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేశ్




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో 2029 నాటికి ప్రపంచస్థాయి విద్యా వ్యవస్థను తయారుచేయడమే లక్ష్యంగా పలు విప్లవాత్మక సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ కమిషన్ (%ూర్‌తీుఎవ%) ఆధ్వర్యాన మెల్‌బోర్న్ లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో స్టడీ మెల్‌బోర్న్, విక్టోరియన్ ఎడ్యుకేషన్, స్కిల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా - మిగతా3లో

### ఏపీలో ఘోర బస్సు ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి

- కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ డిమాండ్
- కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది మృతి
- ఘటనపై ఉన్నతస్థాయి విచారణకు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే డిమాండ్
- ఇది నిర్లక్ష్యం లేదా కుట్ర అయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేసిన శివకుమార్
- గతవారం ఇలాంటి ఘటనే జరిగినా చర్యలు తీసుకోలేదని ఆరోపణ



### స్వేచ్ఛా హక్కులపై భారత్‌కు ఐక్యరాజ్య సమితి సూచన

- తీవ్రంగా స్పందించిన జైశంకర్
- మైనార్టీల రక్షణకు, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులు కాపాడాలన్న ఐరాస
- ఐరాస నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించలేవన్న జైశంకర్
- ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని వ్యాఖ్య




## ఆఖరికి దీనిపైనా

# వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తోంది

- కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద మంటల్లో కాలిపోయిన ట్రావెల్స్ బస్సు
- వైసీపీ శవ రాజకీయాలు చేస్తోందంటూ పయ్యావుల కేశవ్ ఫైర్
- ప్రమాదానికి గురైన బస్సుకు 2027 వరకు పర్మిట్ ఉందని వెల్లడి
- అసలు పత్రాలను మీడియాకు చూపించిన మంత్రి పయ్యావుల

**కర్నూలు**

కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ప్రతిపక్ష వైసీపీ నీచ రాజకీయాలు చేస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బాధిత కుటుంబాలు తీవ్ర దుఃఖంలో ఉంటే, వైసీపీ మాత్రం శవ రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. శుక్రవారం అనంతపురంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమాదానికి గురైన బస్సు ఫిట్‌నెస్, పర్మిట్లపై వైసీపీ నాయకులు నకిలీ పత్రాలను సృష్టించి - మిగతా3లో



# ఆల్ ఈజ్ వెల్ కాదా పవన్ వర్సెస్ రఘురామ...

**భీమవరం :** కూటమి లో అంతా బాగానే ఉన్నట్టు అటు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కేడర్‌కు సర్ది చెబుతూనే ఉంటారు. కానీ ఎప్పటికప్పుడు వాళ్లలో ఉన్న బేదాభిప్రాయాలు చాలా అంశాల్లో బయటపడుతూనే ఉన్నాయి. ప్రస్తుతం ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ రాజు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒకే అధికారి అంశంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడం కూటమిని ఉలిక్కిపడేలా చేసింది అనడంలో అనుమానమే లేకుండా పోయింది.భీమవరం డీఎస్పీ జయసూర్యపై చాలాకాలంగా ఆరోపణలు ఉన్నాయి. స్థానికంగా పేకాట, జూదం లాంటి వాటిని ప్రోత్సహించడంతోపాటు ఎవర్నీ లెక్క చేయడం లేదనేది ఆయనపై ఉన్న ఆరోపణ. దానితో ఆయన్ను గతంలో ట్రాన్స్ఫర్ చేసినా మళ్ళీ భీమవరానికి పోస్టింగ్ తెచ్చుకోవడం స్థానిక ఎమ్మెల్యే (జనసేన ) తన అభిప్రాయానికి కూడా ఈ ఇష్యూలో విలువ లేదనడంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్వయంగా ఈ అంశంలో కలుగజేసుకున్నారు. డీజేపీని దీనిపై సమాచారం కోరడంతో వెంటనే రియాక్ట్ అయిన సీఎం, హోంమంత్రి, డీజీపీ సదరు అధికారిపై చర్యలు తీసుకున్నారు. హోంమంత్రి అనిత దీనిపై మాట్లాడుతూ కూటమిలో అంతా బానే ఉందని పవన్ ఆ అధికారిపై స్పందించక ముందే తమ వద్ద సమాచారం ఉందని అందుకే వెంటనే యాక్షన్ తీసుకున్నమని సర్ది చెప్పుకొచ్చారు. అయితే ముందుగానే జయసూర్య వ్యవహారంపై సమాచారం హోంశాఖ వద్ద ఉంటే ఇన్నాళ్లు తనకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం ఎందుకు చెయ్యలేదు అనే ప్రశ్నకు సమాధానం లేదు. ఇక లేటెస్ట్‌గా డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ రాజు మాట్లాడుతూ ఆ అధికారి చాలా మంచివాడు అని తనపై పవన్ కళ్యాణ్‌కు తప్పుడు సమాచారం ఇచ్చారని అనడం తీవ్ర సంచలనం సృష్టించింది. అంటే స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు)పవన్‌కు తప్పు సమాచారం ఇచ్చారని ఆయన అభిప్రాయమా అన్న విషయం చెప్పనే లేదు. ఒకవేళ జయసూర్య అంత మంచి అధికారి అయితే కూటమి ప్రభుత్వం ఎందుకు యాక్షన్ తీసుకుంది అనే దానికీ ఆయన క్లారిటీ ఇవ్వలేదు. పైగా కొన్ని రకాల పేకాటకు అనుమతి ఉందంటూ ఆయన చెప్పుకు వచ్చారు. ఇప్పుడు అంతా "ంశ్రీశ్రీ తిబ చివశ్రీశ్రీ" అంటూ చెప్పుకొస్తున్న కూటమి అధినేతల మధ్య రఘు రామ కృష్ణ రాజు మాటలు పెద్ద గందరగోళాన్నే సృష్టించాయి.ఏపీ రాజకీయాల్ని గమనిస్తే ఒక్క విషయం మాత్రం స్పష్టంగా అర్థమవుతోందని విశ్లేషకులు అంటారు. అదే 'పవన్ కళ్యాణ్‌కు కోపం వచ్చే ఏ పనీ చంద్రబాబు, లోకేష్ చేయడం లేదు ". పవన్ చెప్పిన ప్రాంతంలో వెంటనే రోడ్లు పడుతున్నాయి. పవన్'లులు'పై విమర్శలు చేస్తే వెంటనే చంద్రబాబు కూడా వారిపై ఆగ్రహం



వ్యక్తం చేస్తున్నారు. నిన్న మొన్నటి కందుకూరు బాదితులకు అంతటి ఉదార నష్ట పరిహారం ప్రకటన వెనుక కూడా పవన్ కి ఆ అంశంలో కోపం రాకూడదనే ఆలోచన అనే వాదన ఉంది. పవన్‌కి కోపం వస్తే బీజేపీ అధిష్టానానికి కోపం వచ్చినట్టే అని ప్రస్తుతం టీడీపీ భావిస్తోంది అనేది రాజకీయ వర్గాల అభిప్రాయం. అదే టీడీపీ చర్యల్లో స్పష్టంగా కనపడుతోంది. కూటమిలోని కింది స్థాయి నేతల్లో ఇది కనపడడం లేదు. తమను లెక్కల్లోకి తీసుకోవడం లేదని టీడీపీ నేతలపై జనసేన ఎమ్మెల్యే లు, ఇతర నేతలు పదే పదే ఆరోపించినా పవన్ వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేసుకుంటూ వచ్చారు. కానీ ఇప్పుడు క్షేత్రస్థాయి పరిస్థితి పవన్‌కు అర్థం కావడంతో ఆయనే కొన్ని అంశాలపై సీరియస్ కావడం మొదలు పెట్టారు. ఇది టీడీపీ అధి నాయకత్వాన్ని కాస్త ఆలోచనలో పడేసింది. ఇలాంటి పరిస్థితిల్లో ఒక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిపై పవన్ విమర్శలు చేయడం వెంటనే ప్రభుత్వం స్పందించి అతనిపై చర్యలు తీసుకోవడం వరకూ బాగానే ఉన్నా ఇప్పుడు అదే అధికారికి అధికార టీడీపీ ఎమ్మెల్యే అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణరాజు మద్దతుగా మాట్లాడడం కూటమిని ఉలిక్కిపడేలా చేసింది. దీనితో చంద్రబాబు,పవన్ కళ్యాణ్,లోకేష్, అనిత లాంటి వాళ్ళు చెబుతున్నట్టు నిజంగా కూటమిలో అంతా "అల్ ఈజ్ వెల్ " అనే మాట నిజమేనా అన్న కొత్త చర్చ ఏపీ ప్రజల్లో మొదలైంది.అయితే డిప్యూటీ స్పీకర్, ఉండి టీడీపీ ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు మాత్రం అదే డీఎస్పీకి క్లీన్ చిట్ ఇవ్వడం ఇప్పుడు కూటమి పార్టీల్లో చర్చనీయాంశంగా మారింది. డీఎస్పీ జయసూర్యకు మంచి ట్రాక్ రికార్డు ఉందని రఘురామ కృష్ణరాజు కితాబిచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లాల్లో జూదంపై పోలీసులు పట్టిష్టమైన నిఘా పెట్టారని అన్నారు. అందుకే డీఎస్పీపై ఆరోపణలు కొందరు పనిగట్టుకుని చేస్తున్నారని రఘురామ కృష్ణరాజు అభిప్రాయపడ్డారు. తన నియోజకవర్గమైన ఉండిలో ఎలాంటి జూదం జరగడం లేదని, పేకాట శిబిరాలు నడవడం లేదని స్పష్టం చేశారు. దీంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ డీఎస్పీపై నివేదిక కోరితే డిప్యూటీ స్పీకర్ మాత్రం క్లిన్ చిట్ ఇవ్వడం హాట్ హాట్ గా మారింది నిజానికి గోదావరి జిల్లాల్లో పేకాట అనేది సాధారణమని, కోడిపందేలు ఎలాగో పేకాట కూడా అలాగే ఆడుకుంటారని, అది జూదం కాదని కొందరు టీడీపీ నేతలు అంటున్నారు. కానీ డీఎస్పీ జయసూర్య మాత్రం జూదగృహాలను ప్రోత్సహిస్తున్నారని పవన్ కళ్యాణ్ కు సమాచారం ఇచ్చిందెవరన్న దానిపై టీడీపీ నాయకత్వం ఆరా తీస్తున్నట్లు తెలిసింది. పశ్చిమ గోదావరి జిల్లాలో జనసేన ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. భీమవరం ఎమ్మెల్యే జనసేనకు చెందిన వారే కావడం విశేషం. ఈ నేపథ్యంలో డీఎస్పీ వ్యవహారంలో పవన్ కళ్యాణ్ అలా ఎందుకు స్పందిచాల్సి వచ్చింది? వెంటనే డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఎందుకు రియాక్ట్ కావాల్సి వచ్చిందన్న దానిపై మాత్రం క్లారిటీ లేదు. మొత్తం మీద ఏదో జరుగుతుందన్న అనుమానం మాత్రం టీడీపీ అగ్రనాయకత్వంలో బయలుదేరింది. ఎస్పీ ఇప్పటికే డీఎస్పీ జయసూర్యపై విచారణ జరుపుతున్నారు. విచారణ జరుగుతున్న సమయంలో డిప్యూటీ స్పీకర్ ఈ వ్యాఖ్యలు చేయడంపై చర్చ నడుస్తుంది

# గూగుల్ డేటా సెంటర్.. వంద అనుమానాలు

**విశాఖపట్టణం :** గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్ వైజాగ్‌లో ఎంటరవుతోంది. ఇంటర్నెట్ ప్రపంచాన్నే తన గుప్పిట్లో పెట్టుకున్న గూగుల్.. ప్రపంచంలోనే అతిపెద్ద ంఎ హబ్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తోంది. ఇంతవరకూ అమెరికా బయట గూగుల్ ఇంత భారీ ప్రాజెక్టు ఏర్పాటు చేయలేదు. ఏకంగా లక్షా 30వేల కోట్ల పెట్టుబడి వస్తున్నట్లు ప్రకటించింది. ఇంత పెద్ద సంస్థ అంత పెద్ద పెట్టుబడిని పెడుతుంటే.. అది రాష్ట్రానికి గర్వకారణంగానే ఉంటుంది. అయితే ఈ ప్రాజెక్టుపై సంబరం ఎంతుందో ఆందోళన కూడా అదే స్థాయిలో ఉంది. ఒక బిగ్ జెయింట్ వచ్చినప్పుడు.. ఎలాంటి ఎకోసిస్టమ్ వస్తుందన్న దానికి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ఉదాహరణగా ఉంది. ఇప్పుడు అదే సిమిలారిటీ వైజాగ్‌లో కనిపిస్తోంది. కానీ మరి అలాంటి డవలప్‌మెంట్ ఇక్కడ వస్తుందా..? ప్రభుత్వం చెప్పే ఉద్యోగాలు రావు అని, పర్యావరణపరంగా సమస్యలు అని.. ఈ ప్రభుత్వం గూగుల్‌ను రప్పించడం కోసం ఉదారంగా చాలా తాయిలాలు ఇచ్చేసిందని.. ప్రచారం జరుగుతోంది. ఇంత జరుగుతున్నప్పుడు.. ప్రభుత్వం వైపు నుంచి దానిపై క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. గూగుల్ రాకపై అధికార ప్రకటన వచ్చింది, ఆ తర్వాత సంబంధిత మంత్రి లోకేష్ మీడియా సమావేశంలో చాలా విషయాలు చెప్పారు. అయినా కానీ కొన్ని ప్రశ్నలు అలాగే మిగిలిపోయాయి. దీనిపై ప్రభుత్వం నుంచి మాత్రం క్లారిటీ రావడం లేదు. లక్ష కోట్లకు పైగా పెట్టుబడి అంటే.. ఆ స్థాయిలో ఉద్యోగాలు ఉండాలి కదా.. ప్రభుత్వం ఏకంగా 1.8లక్షల ఉద్యోగాలు వస్తాయంటోంది. దీనిపైనే ఎక్కువ సందేహాలున్నాయి. మామూలుగా ఓ డేటా సెంటర్‌లో 200 కు మించి శాశ్వత ఉద్యోగాలు ఉండవని లెక్కలు చెబుతున్నాయి. పరోక్ష ఉద్యోగాలు ఓ 600 ఉంటాయి. అంటే మొత్తం 1000కి మించి వచ్చే అవకాశం లేదు. నిర్మాణ సమయంలో 20వేల మందికి తాత్కాలిక ఉద్యోగాలు ఉంటాయి. వైసీపీ ప్రభుత్వంలో అదానీ సెంటర్ 300 మెగావాట్లతో ఏర్పాటు చేస్తున్నప్పుడు.. 39వేల ఉద్యోగాలు వస్తాయని స్వయంగా అప్పటి సీఎం జగన్ చెప్పారు. ఇప్పుడు వస్తోంది.. దానికి 3రెట్లు ఉంది. అంటే లక్షా 20వేల ఉద్యోగాలు రావాలి... డేటా సెంటర్‌తో పాటు.. ఐటీ పార్క్, స్కిల్ యూనివర్సిటీ కూడా ఉంది అందుకే అన్ని ఉద్యోగాలు చెప్పామంటోంది. అప్పటి ఐటీ మంత్రి గుడివాడ అమరనాథ్ ఉద్యోగాల గురించి ప్రశ్నిస్తున్నారు. కానీ అన్ని ఉద్యోగాలు ఎలా వస్తాయని ప్రభుత్వం నుంచి అధికారికంగా క్లారిటీ ఇవ్వడం లేదు. డేటా సెంటర్ కాకుండా ఇంకేమైనా వస్తాయా..?డేటా సెంటర్ కోసం తుర్లవాడలో 200 ఎకరాలు, ఆనందపురం ముడసర్లోవలో 100 ఎకరాలు, రాంబిల్లిలో 160 ఎకరాలు తీసుకున్నారు. ఈ మూడూ ఒకచోట లేవు. ఈ మూడు చోట్ల కలిపి క్లస్టర్ వస్తోందా.. లేదా వేరు వేరు ప్రాజెక్టులా.. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. పెద్ద ప్రాజెక్టు రావాలన్నా ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ జరగాలి.. ఈ ప్రాజెక్టు కోసం ఆ అసెస్‌మెంట్




జరిగిందా.. జరిగితే దాని ఇంపాక్ట్ ఏంటి.. అన్నది ఎక్కడా పబ్లిక్ డాక్యుమెంట్ లేదు. ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణంపై పడే ప్రభావం ఏంటన్నదానిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదు. పర్యావరణ ప్రభావ అంచనా కోసం పబ్లిక్ హియరింగ్ జరపాలి. బహుశా దానిని ముందు ముందు నిర్వహిస్తారా లేక అన్ని అనుమతులు ఇచ్చేశారా... దీని గురించి చెప్పడం లేదు. ప్రాజెక్టుకు సంబంధించిన ఏ నివేదికలు బయట పెట్టడం లేదు కాబట్టి భూ కేటాయింపులు రద్దు చేయాలని హ్యూమన్ రైట్స్ ఫోరమ్ డిమాండ్ చేస్తోంది. గూగుల్ లాంటి భారీ ప్రాజెక్టును ఆకర్షించడానికి ఇన్సెంటివ్‌లు ఇవ్వాల్సి ఉంటుంది. అందులో ఏం తప్పు లేదు. చాలా సందర్భాల్లో సంప్రదింపుల ద్వారా ఇది జరుగుతుంది. ఒక్కో సందర్భంలో ఇలాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టును తీసుకురావడానికి.. ఇతర రాష్ట్రాలతో పోటీని తట్టుకోవడానికి ఎక్కువగానే రాయితీలు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే గూగుల్‌తో వస్తున్న లాభం కంటే.. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలే ఎక్కువ అని విమర్శలు వచ్చాయి. కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే.. ఏపీ ప్రభుత్వం 22వేల కోట్ల రాయితీలు ఇచ్చిందని.. చెప్పారు. ఏపీలో ఉన్న ఆర్థిక పరిస్థితికి అంత అవసరమా.. ఇది రైట్ ఇన్వెస్ట్‌మెంట్ కాదు అని ఆయన విమర్శించారు. గూగుల్‌కి ఏమిచ్చారు అన్నది స్పష్టంగా ఎక్కడా చెప్పలేదు. మనీ కంట్రోల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో లోకేష్ మాత్రం భూమిని ఊరికే ఇవ్వలేదని మార్కెట్ ప్రైస్‌లో కొంత డిస్కౌంట్ ఇచ్చామని చెప్పారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భూమి విలువలో 25శాతం, కమర్షియల్ విద్యుత్‌లో యూనిట్‌కు ఒక రూపాయి... స్టేట్ జీఎస్టీ ఎస్జీఎస్టీలో పూర్తిగా మినహాయింపు, స్టాంప్ డ్యూటీ, ఎలక్టిసిటీ డ్యూటీ మినహాయింపులు ఇచ్చారని చెబుతున్నారు. దీని ద్వారా వచ్చే లాభం ఇన్ సెంటివ్ లను మించి ఉంటుందని ప్రభుత్వం స్పష్టంగా చెప్పడం లేదు. మిగతా రాష్ట్రాల్లో ఈ స్థాయిలో రాయితీలు లేవని చెబుతున్నారు. ఇప్పుడు ప్రజల్లో ఆందోళనకు కారణమైన అంశం ఇది. ఇతర దేశాల్లో డేటా సెంటర్లపై వ్యతిరేకత ఉందని.. దీనికి భారీ ఎత్తున నీళ్లు అవసరం అవుతాయని.. వైజాగ్‌లో డేటా సెంటర్ చుట్టుపక్కల భూగర్భ జలాలు అడుగంటి పోతాయని.. అక్కడ భూములు కొనొద్దని చాలా ప్రచారాలు జరుగుతున్నాయి. ఈ ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవాలి. ఈ డేటాసెంటర్‌కు ఎంత నీరు అవసరం అవుతుందన్న డాక్యుమెంట్ లేదు. అయితే ఓపెన్ ంఎ సోర్సుల ద్వారా అంచనా కట్టింది ఏంటంటే.. గూగుల్ డేటా సెంటర్‌కు ప్రతిరోజూ 11-19 మిలియన్ లీటర్ల నీరు అవసరం అని లెక్క గట్టారు. వైజాగ్ కు సరిపడా నీరు అవసరం అవుతుందా అని పరిశీలిస్తే.. అంత ఉండకపోవచ్చు. విశాఖపట్టణానికి ప్రతిరోజూ 400 మిలియన్ గ్యాలన్ల నీరు అవసరం అవుతోంది. ఏడాదికి 146 బిలియన్ లీటర్లు అవసరం.. డేటా సెంటర్‌కు ఏడాదికి 4-7 బిలియన్ లీటర్లు అవసరం. విశాఖ అవసరాల్లో 3-5% అవసరం అవుతుందని అర్థం అవుతోంది. ఈ లెక్కల ప్రకారం ఏడాదికి 0.25ఓఆ అవసరం. అయితే ఇది అధికారిక సమాచారం కాదు. ఇది గోదావరి నుంచి ఇస్తామని చెబుతున్నారు కానీ.. ఏంత అనే క్లారిటీ లేదు. ఇది మరో ముఖ్యమైన విషయం. దీనిపై కూడా ప్రభుత్వం నుంచి ఎంత అవసరమో చెప్పలేదు. ఓపెన్ సోర్సులో ఉన్న సమాచారం ప్రకారం 1 ఉచి డేటా సెంటర్‌ను ఒక గంట నిర్వహించాలంటే.. గిగా వాట్ విద్యుత్ అవసరం. ఇది ఒక రోజుకు 24 మిలియన్ వాట్ అవర్ అవసరం అవుతుంది. వైజాగ్ సిటీ మొత్తం ఉపయోగించేది రోజులు 18 మిలియన్ వాట్ అవర్. అంటే వైజాగ్ వాడే విద్యుత్ కంటే.. 30శాతం ఎక్కువ. ఈ లెక్కలు కరెక్టు అని కాదు.. అందుబాటులో ఉన్న సమాచారం మాత్రమే. అయితే దీనిపై లోకేష్ ఓ క్లారిటీ ఇచ్చారు. దీని కోసం ప్రత్యేకంగా గ్రిడ్ ఏర్పాటు చేస్తున్నామంటున్నారు. ఎంత విద్యుత్ అవసరమో చెప్పలేదు కానీ.. ఆ విద్యుత్ మొత్తం రెన్యువల్ ఎనర్జీ.. అంటే సోలార్, విండ్, స్టోరేజ్ ద్వారా చేస్తామన్నారు. ప్రత్యేకమైన గ్రిడ్ ఏర్పాటుకు గూగుల్ పెట్టుబడి పెడుతుందని.. ఆ విద్యుత్‌లో తాము డిస్కౌంట్ ఇస్తామని లోకేష్ చెప్పారు. అయితే ఈ గ్రిడ్ ద్వారా వచ్చే విద్యుత్ సరిపోతుందా.. పీక్ అవర్స్ లో సరిపోకపోతే.. థర్మల్ విద్యుత్ వాడాల్సి ఉంటుందన్న విమర్శలు ఉన్నాయి. దీనిపై స్పష్టత లేదు, గూగుల్ విషయంలో మరో విమర్శ.. ఇది చాలా రహస్యంగా ఉంచడం గురించి. పెట్టుబడులు కన్ఫామ్ అయ్యే వరకూ రహస్యంగా ఉంచడం అనేది వ్యూహాత్మక నిర్ణయమే. కానీ పారదర్శకతపై సందేహాలు వస్తున్నప్పుడు క్లారిటీ ఇవ్వాల్సి ఉంటుంది. గూగుల్ పెట్టుబడి పెట్టడానికి ముందు రోజు కూడా ప్రభుత్వ అధికారిక ప్రెస్‌నోట్‌లో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి అన్నారు. కానీ.. ఒప్పందం కుదిరిన తర్వాత.. అది 15 బిలియన్ డాలర్లు అని చెప్పారు. ఏకంగా 40వేల కోట్ల పెట్టుబడి పెరిగి పోయింది. ఒక్క రోజులో అంత పెరుగుదల ఎలా సాధ్యం అయింది.? గూగుల్‌తో పాటు.. అదానీ, ఎయిర్‌టెల్ చేరాయి. ఇదంతా ఎలా జరిగిందన్న విషయంలో పారదర్శకత లేదన్న వ్యాఖ్యానాలు ఉన్నాయి. ఇవి కాకుండా.. డేటా సెక్యూరిటీ.. డేటా సావరినీటి వంటి విషయాలపైనా చర్చ జరుగుతోంది. అయితే ఇండియాకు సంబంధించిన డేటా దేశం దాటి పోదని.. ఆ విషయంలో చట్టపరమైన రక్షణ ఉందని లోకేష్ చెప్పారు. కానీ పైన చర్చించిన మిగిలిన విషయాలపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదు.

## అడవుల ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు..

-మొదటిపేజీ తరువాయి

గ్రేట్ గ్రీన్‌వాల్ ప్రచార పోస్టర్లు అధికారులతో కలిసి ఆవిష్కరించారు పవన్ కళ్యాణ్. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడారు. శేషాచలం అడవుల్లో ఎర్రచందనం విత్తనాలు చల్లించేందుకు ప్రణాళిక చేస్తున్నామని పేర్కొన్నారు. దేశ అవసరాలకు తగిన కలపని ఏపీ నుంచి అందిద్దామని సూచించారు. ఎకో టూరిజం ప్రోత్సాహంతో గిరిజన యువతకు ఉపాధి లభిస్తోందని చెప్పుకొచ్చారు. అటవీ శాఖను ఆదాయార్జన శాఖగా తయారు చేయాలని అధికారులకి దిశానిర్దేశం చేశారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఏపీకి వరం కావాలని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

**ఆ ఘటనపై పవన్ కళ్యాణ్ ప్రగాఢ సానుభూతి..**

మరోవైపు.. తిరుపతి జిల్లా వేదాంతపురం వద్ద స్వర్ణముఖి నదిలో నలుగురు యువకులు గల్లంతయ్యారు. ఈ ఘటనపై పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ దుర్ఘటన తనకు తీవ్ర ఆవేదన కలిగించిందని తెలిపారు. నలుగురు యువకులు గల్లంతవగా, ఒకరి మృతదేహం లభ్యమైందని అధికారులు సమాచారం ఇచ్చారని చెప్పుకొచ్చారు. గల్లంతైన వారి జాడ కనిపెట్టేందుకు చేపట్టిన చర్యలని అధికారులు వివరించారని అన్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వర్షాలు కురుస్తున్న సమయమిదని... నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తాయని... వాటిలో ఈతకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అధికారులు నీటి ప్రవాహాల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## ఆఖరికి దీనిపైనా వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తోంది

-మొదటిపేజీ తరువాయి

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేశవ్ విమర్శించారు. మార్చి నెలలో ఇచ్చిన ఒక సర్టిఫికెట్‌ను చూపిస్తూ, బస్సుకు అర్హత లేదని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. వాస్తవానికి ఆ బస్సుకు 2027 వరకు పర్మిట్ చెల్లుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన అసలు పత్రాలను ఆయన మీడియా ముందు ప్రదర్శించారు. "బాధిత కుటుంబాలు కన్నీరుమున్నీరుగా విలపిస్తుంటే, వారికి అండగా నిలవాల్సింది పోయి.. ఇలాంటి సమయంలో రాజకీయ లబ్ధి కోసం పాకులాడటం సిగ్గుచేటు" అని పయ్యావుల కేశవ్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ చేస్తున్న ఈ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి వివరించారు.

## విద్యారంగంలో వరల్డ్ క్లాసు వసతులు కల్పిస్తాం పెట్టుబడులు పెట్టండి

-మొదటిపేజీ తరువాయి

లోకేష్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలను మెరుగుపర్చడమే లక్ష్యంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (%ాజుఖ్రూా%) కార్యక్రమాన్ని ఈ ఏడాది నుంచే అమలు చేస్తున్నాం. మేం అమలు చేస్తున్న లీప్ కార్యక్రమం విద్యారంగంలో కొత్త తరానికి మార్గదర్శకత్వం వహిస్తోంది. అంతర్జాతీయస్థాయి ఉత్తమ బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నాం. 21వ శతాబ్దపు నైపుణ్యాలకు విద్యార్థులను సన్నద్ధం చేయడమే మా లక్ష్యం. సాంప్రదాయ విధానాలకు స్వస్తి చెబుతూ... ఆట ఆధారిత పాఠ్యాంశాలు, ఏఐ ఆధారిత పరిష్కారాలతో బోధనా శిక్షణ, ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (%ఖీూచీ%) వంటి వినూత్న కార్యక్రమాలను లీప్ ప్రోగ్రామ్ లో అమలు చేస్తున్నాం. ఏఐ, ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా విద్యార్థులను టెక్నికల్, లీడర్ షిప్, రియల్ లైఫ్ నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి ఫలితాల ఆధారిత విధానం అమలుకు శ్రీకారం చుట్టాం. %చీజూ% 2020 లక్ష్యాలకు అనుగుణంగా సవరించిన పాఠ్యాంశాలు, భవిష్యత్ నైపుణ్యాలు, డిజిటల్ ఎడ్యుకేషన్ ద్వారా సమగ్ర అభ్యాసం కొత్త విధానంలో అంతర్భాగంగా ఉన్నాయని చెప్పారు. అన్ని స్థాయిల్లో నైతిక విలువలకు పెద్దపీట వేస్తూ ప్రత్యేకంగా పాఠ్యాంశాలు ప్రవేశపెట్టామని మంత్రి లోకేష్ తెలిపారు.స్టడీ మెల్‌బోర్న్ ప్రతినిధులు మాట్లాడుతూ... ప్రతి ఏటా 170 దేశాల నుంచి 1.75 లక్షల మందికి పైగా అంతర్జాతీయ విద్యార్థులు విద్యాభ్యాసం కోసం విక్టోరియా వస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా చైనా, భారత్, వియత్నాం, నేపాల్ నుంచి పెద్దసంఖ్యలో విద్యార్థులు వస్తున్నట్లు చెప్పారు. వీరిద్వారా విక్టోరియా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు %వి%12.6 బిలియన్ల ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆస్ట్రేలియాలో పోస్ట్ స్టడీ పని అవకాశాలను కోరుకునే విద్యార్థులకు విక్టోరియా గమ్యస్థానంగా ఉందని తెలిపారు. ఆవిష్కరణ, పరిశోధన, సృజనాత్మకతలకు పెద్దపీట వేస్తూ... విక్టోరియాలో చదువుతో పాటు స్కాలర్ షిప్ లు, పని అవకాశాలు వంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్యార్థులకు విక్టోరియా నెం.1 గమ్యస్థాంగా ఉంది. హైక్వాలిటీ ఎడ్యుకేషన్, కల్చరల్ డైవర్సిటీ, ఉత్సాహభరితమైన జీవనశైలి తమ ప్రత్యేకతలని తెలిపారు. వరల్డ్ మోస్ట్ లివబుల్ సిటీల్లో మెల్ బోర్న్ నెం.1 ర్యాంకు సాధించిందని స్టడీ మెల్‌బోర్న్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెల్‌బోర్న్ యూనివర్సిటీ, మోనాష్ యూనివర్సిటీ, స్విన్ బర్న్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ, ఆర్ఎంఐటీ యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిద్రలోనే సజీవ దహనం

-మొదటిపేజీ తరువాయి

గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకొని హాహాకారాలు చేస్తూ కొందరు బయటపడగా, పలువురు మంటల్లోనే చిక్కుకున్నారు.. పోలీసులకు సమాచారం రావడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారు. బస్సు మొత్తం పూర్తిగా కాలిపోయింది. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారు ఉన్నట్లు సమాచారం.

**ప్రాణాలతో బయటపడిన వారు వీరే..**

ప్రమాదం నుంచి రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీలక్ష్మి, నవీన్‌కుమార్, అఖిల్, జష్మిత, అకీర, రమేష్, జయసూర్య, సుబ్రహ్మణ్యం బయటపడ్డారు. హిందూపూర్‌కు చెందిన నవీన్ బస్సు ప్రమాదంలో గాయాలైన వారిని ఆరుగురిని తన కారులో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. పుట్టపర్తి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న హైమా రెడ్డి బస్సులో మంటలు చెలరేగడాన్ని చూసి ఆగారు. పోలీసులకు ఆమె సమాచారం అందించడంతో వెంటనే వారు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

## బస్ ప్రమాద దుర్ఘటన.. 16 బృందాలతో దర్యాప్తు

**కర్నూలు :** కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాద ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఏపీ హోం మంత్రి అనిత వెల్లడించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. మృతుల్లో ఏపీ, తెలంగాణ నుంచి ఆరుగురు చొప్పున, ఒడిశా, బిహార్ నుంచి ఒక్కొక్కరు, తమిళనాడు, కర్ణాటక నుంచి ఇద్దరు చొప్పున ఉన్నారు. మరొకరి మృతదేహం గుర్తించాల్సి ఉంది. కర్నూలు వ్యాస్ ఆడిటోరియంలో మంత్రులు అనిత, రాం ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. బస్సులో 39 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నారులతోపాటు గుర్తు తెలియని మరో వ్యక్తి ఉన్నట్లు చెప్పారు. ప్రమాదం నుంచి ఇద్దరు డ్రైవర్లు సహా 27 మంది బయటపడ్డారు. స్వల్ప గాయాలతో ఆస్పత్రుల్లో 12 మంది చికిత్స పొందుతున్నారని వివరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హోం మంత్రి వెల్లడించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్ ఇచ్చిన ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా పూర్తిగా కాలిపోయాయన్నారు. చనిపోయిన వ్యక్తుల డీఎన్ఏ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందజేస్తామన్నారు. ఈ ప్రమాదంపై 16 బృందాలతో అన్ని కోణాల్లో పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. డీఎన్ఏ పరీక్షల కోసం 10 ప్రత్యేక బృందాలు పని చేస్తాయన్నారు. ప్రమాదానికి కారణాలు అన్వేషించేందుకు మరో 4 బృందాలు, రసాయన విశ్లేషణ కోసం 2 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీకి చెందిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. బస్సు డ్రైవర్లిద్దరూ పోలీసుల అదుపులో ఉన్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. రోడ్డుపై పడి ఉన్న బైకును ఢీ కొట్టినట్లు బస్సు డ్రైవర్ చెప్పాడని, అంతకుముందే రోడ్డు ప్రమాదంలో బైక్ పడిపోయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. " బైకు పైనుంచి బస్సు వెళ్లడంతో మంటలు చెలరేగాయని డ్రైవర్ చెప్పాడు. ప్రమాదానికి గల కారాణాలపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతోంది" అని ఎస్పీ వివరించారు.

# జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై స్పెషల్ డ్రైవ్

– కడప నగరంలోని వివిధ కూడళ్లలో వాహన తనిఖీలను పరిశీలించిన జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్

**అక్టోబర్ 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మైనర్ డ్రైవింగ్, నకిలీ పోలీస్, ప్రెస్, ఇతర శాఖల పేరుతో నెంబర్ ప్లేట్లు, మొబైల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్ లపై జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టిన పోలీస్ అధికారులు, సిబ్బంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీస్ శాఖ కొరడా. 219 ద్విచక్ర వాహనాలు, 21 ఆటోలు, ఒక గూడ్స్ ఆటో సీజ్, 950 మందిపై ఎం.వి యాక్ట్ కేసులు నమోదు, రూ. 2,44,950 జరిమానా విధింపు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని పోలీస్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపే వారిపై పోలీస్ అధికారులు కొరడా ఝుళిపించారు. జిల్లా వ్యాప్తంగా 70 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి 219 ద్విచక్ర వాహనాలు, 21 ఆటోలు, ఒక గూడ్స్ ఆటో సీజ్ చేశారు. 950 మందిపై ఎం.వి యాక్ట్ కేసులు నమోదు చేసి రూ. 2,44,950 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్.పి గారు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కడప నగరంలోని వివిధ కూడళ్లలో జరుగుతున్న వాహన తనిఖీల స్పెషల్ డ్రైవ్ ను జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ స్వయంగా పరిశీలించారు. సెవెన్ రోడ్స్ సర్కిల్, కృష్ణా సర్కిల్, అప్సరా సర్కిల్, డా.బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్, ఐ.టి.ఐ సర్కిల్, ఊటుకూరు సర్కిల్ లలో జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ ను జిల్లా ఎస్.పి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మీడియాతో మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, రికార్డులు లేని వాహనాలు, కంపెనీ ఫిట్టెడ్ సైలెన్సర్ లను కాకుండా ఇతర సైలెన్సర్లను వాడడం, అనధికారికంగా సైరన్ లను వాడేవారిపై, వివిధ శాఖల



పేరుతో నకిలీ నెంబర్ ప్లేట్ లు కలిగి ఉన్నవారిపై, డ్రంకెన్ డ్రైవింగ్, రోడ్లపై అడ్డ దిడ్డంగా పార్కింగ్ చేసే వారిపై, ఓవర్ లోడింగ్, అతి వేగంగా నడిపే వాహనాలపై జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగిందని ఎస్.పి. తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా ఉండడం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపే మైనర్ల వాహనాలు సీజ్ చేసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. పదేపదే పట్టుబడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్.పి తెలిపారు. జిల్లాలో కొందరు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతున్నారని ఎస్.పి గారు పేర్కొన్నారు. రోడ్డు పై వాహనాలు నడిపేటప్పుడు క్రమశిక్షణతో నడపాలని జిల్లా ఎస్.పి సూచించారు. రాంగ్ రూట్ లో వెళ్లకూడదన్నారు. 2024 సం.లో 296 మంది రోడ్డు ప్రమాదాల వల్ల మరణించారని, ఈ ఏడాది ఇప్పటివరకు 276 మంది మరణించడం జరిగిందని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని కోరారు. జిల్లా ఎస్.పి వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ దారెడ్డి భాస్కర్ రెడ్డి ఉన్నారు.

# ప్రమాద భరితంగా ఏటు గట్టుకి ఇరువైపులా పిచ్చి మొక్కలు

**తాళ్లపూడి ,అక్టోబర్ 24,ప్రజా జ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామం నుండి కొవ్వూరు వరకు ప్రధాన ఏటిగట్టుకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక ప్రమాదాలకు ప్రధాన కారణమవుతుంది. కొవ్వూరు నుండి తాడిపూడి గ్రామం వరకు దాదాపు 20 కిలోమీటర్ల మేర రోడ్డు ఇదే పరిస్థితి. నిత్యం వందలాది మంది ప్రజలు, రైతులు, స్కూల్ విద్యార్థులు ఈ రోడ్డు ద్వారానే రాకపోకలకు సాగిస్తున్నారు. అలాగే రాత్రి పగలు తేడా లేకుండా వైద్య సదుపాయాల కొరకు పట్టణాలు వెళ్లేందుకు ప్రయాణికులు, వాహనదారులు ఈ రోడ్డును ఆశ్రయిస్తున్నారు. ఈ రహదారిలో మూల మలుపుల వద్ద తుప్పల రూపంలో మృత్యువు కాపు కాచి ఉన్న పట్టించుకోని అధికారులు. పిచ్చి మొక్కల వలన ఎదురుగా వచ్చే వాహనం కనబడక భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని వాహనదారులు వాపోతున్నారు. మొక్కలకు తోడు ప్రైవేటు సంస్థల అడ్వర్టైజ్మెంట్ బోర్డులు వాహనదారులను మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.



ప్రభుత్వ శాఖలు ప్రమాద హెచ్చరికల కోసం ఏర్పాటు చేసిన హెచ్చరికల బోర్డులు తుప్పల చాటున దర్శనం ఇవ్వడం విశేషం. ఈ రోడ్డుపై ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగి చాలా మంది గాయపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వాహనదారుల ఇక్కట్లు పట్టించుకుంటారో లేదో వేచి చూడాలి

# పట్టణంలో నెలకొన్న సమస్యలన్నీ పూర్తి చేస్తాం

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

సిపిఐ దీక్షా ను నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింపజేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** పట్టణంలో నెలకొన్న సమస్యలనీ పూర్తి చేస్తామని గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు.పట్టణంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో 11వ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం దీక్ష శిబిరాన్ని సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో కసాపురం పుణ్యక్షేత్రానికి రైల్వే వంతెన వద్ద ఇరుకైన రోడ్డుతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు అదేవిధంగా ట్రాఫిక్ ఎప్పుడు చూసినా జామ్ అవుతూ ఉంటుందినీ ఈ రైలు వంతెన పై ఫ్లైఓవర్ ని నిర్మించాలని అన్నారు. రైల్వే స్టేషన్ ను కొత్తగా నిర్మించినప్పటికీ వెళ్లే దారి కోసం రైల్వే అధికారులు ఒక ఫ్లైఓవర్ నిర్మించలేదునీ పట్టణం నుండి రైల్వే స్టేషన్ కు వెళ్లడానికి ఎస్బిఐ బ్యాంకు ముందు ఒకే ఒక్క దారి మాత్రమే ఉంది అంతేకాకుండా ధర్మవరం గేటు కూడా యువ అకరం లో అండర్ బ్రిడ్జి నిర్మించే ఏర్పాటు చేయాలని అన్నారు. బళ్లారి రోడ్ లో ఉన్న రైల్వే గేట్ ను కూడా ఇటీవల ఎక్కువసార్లు మూసివేస్తు న్నారు ట్రాఫిక్ పెరిగినందు వలన బళ్లారి ఉరవకొండ ఆలూరు వైపు వెళ్లే వచ్చే వాహనాలు గేటుకు రెండువైపులా ఎక్కువ సంఖ్యలో బారులుతీరి నిలిచిపోతున్నాయినీ ఇక్కడ కూడా ఒక ఫ్లైఓవర్ బ్రిడ్జి ను నిర్మించాలని గుత్తి,గుంతకల్ జాతీయ రహదారి పనులను అర్ధాంతరంగా నిలిపి వేసినారు ఈ రోడ్డు 2018 సంవత్సరానికి పూర్తి కావాల్సి ఉంది కానీ ఇంతవరకు పనులు పూర్తికా లేదునీ గుత్తి గుంతకల్ రహదారి చాలా అధ్వానంగా ఉన్నాయని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే ఎక్కువసార్లు గుత్తి,పామిడి పట్టణాలకు ఈ రోడ్డు గుండానే వెళ్లి వస్తూ ఉంటారునీ అన్నారు. ఆలూరు,ఉరవకొండ రోడ్లతో పాటు మన మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లు చాలా అధ్వానంగా



గుంతలు పడి ఉన్నాయినీ గుంతకల్ పట్టణంలో ఉన్నటువంటి ఉర్దూ జూనియర్ కళాశాల కోసం ఎస్జెపి హై స్కూల్ పక్కన భవనాలను కొత్తగా నిర్మించి వాటిని వినియోగించుకోవడం వల్ల స్కూల్ భవనాలు శిథిల వ్యవస్థకు చేరాయినీ అక్కడ అసాంఘిక కార్యకలాపాలు కు నిలయంగా ఉందని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరిం చాలని గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ వివరించారు. కసాపురం రోడ్లో, ధర్మవరం గేట్ రోడ్లో వారం రోజుల తర్వాత పనులు మొదలు పెడతామని ఎమ్మెల్యే అన్నారు. మిగతా సమస్యలు ఒక సంవత్సరంలోనే నెరవేరుస్తానని గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం దీక్షలో ఉన్నవారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమణ చేసిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి గోవిందు, టిడిపి గుంతకల్ ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, బండారు ఆనంద్, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, సొసైటీ అధ్యక్షులు తలారిమస్తానప్ప, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బి.మహేష్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి.గౌస్ సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు సిపిఐ కార్మిక రైతు సంఘం జిల్లా నాయకులు దేవేంద్ర, ఏఐటియుసి మండల నాయకులు ఈశ్వరయ్య, సిపిఐ నాయకులు చితాంబరం, దాసరి శీన,వాసు, ఓబులేష్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు వి.వినోద్ ఆర్.వెంకట్ నాయక్ పట్టణ అధ్యక్షులు రోహిత్ సిపిఐ నాయకులు,పాతగుంతకల్ హమాలి నాయకులు,మిల్లు హమాలి నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఊటుకూరు రింగ్ రోడ్డులో వాహనాల తనికీ...



**చింతకొమ్మదిన్నె అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి న్యూస్)** ఊట్కూర్ రింగ్ రోడ్డులో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ తనికీలలో భాగంగా వాహన దారులు డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు, హెల్మెట్ తప్పనిసరిగా ఉన్నాయా లేదా అని తనికీ నిర్వహించారు. అలాగే వాహనదారులు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏ. యస్. పి ప్రకాశ్ బాబు, చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్ సి. ఐ. బాల మద్దిలేటి, ఎస్.ఐ. శ్రీనివాసులు రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రి డాక్టర్లు మున్సిపల్ కార్యాలయానికి ట్రాక్టర్ వితరణ

**గుంతకల్లు అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** స్థానిక మున్సిపల్ కార్యాలయానికి ప్రైవేట్ ఆస్పత్రి డాక్టర్లు ట్రాక్టర్ వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి గుంతకల్ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామిస్వామి హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో పురవీధుల్లో చెత్తను వేసుకొని కంపోస్ట్ యాడ్ కు తరలించేకి ట్రాక్టర్ ను ప్రవేటు ఆసుపత్రి డాక్టర్లు అందించడం చాలా సంతోషం గా ఉందని అన్నారు. డాక్టర్లకు శాలవాలతో పూలదండలతో సత్కరించి వారికి ధన్యవాదాలు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ట్రాక్టర్ కు పూజ చేసి టెంకాయ కొట్టి నడపడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి అనంతపురం జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ హిమబిందు, సాయి కృష్ణ హాస్పిటల్ డాక్టర్లు వెంకటేశ్వర్లు,వివిధ ప్రైవేట్ ఆస్పత్రి డాక్టర్లు,అలాగే మున్సిపల్ కమిషనర్ నయీమ్మహమ్మద్,ఎం ఈ, డి ఈ , ఏఈలు, టిడిపి సింగర్ నాయకులు బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, టిడిపి కౌన్సిలర్లు వై సుధాకర్,రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర నిరోధక చట్టాలను దుర్వినియోగం చేస్తున్న పాక్

ఉగ్రవాద నిరోధక చట్టాలను పాక్ దుర్వినియోగం చేస్తోందని మానవహక్కుల సంస్థ 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' ఆందోళన వ్యక్తం చేసింది. ఈ చట్టాలను బలోచ్ ఉద్యమకారుల అణచివేతకు వాడుతోందని ఆరోపించింది. 1997 ఉగ్రవాద నిరోధక చట్టం కింద బలోచ్‌కు చెందిన 32 మందిని పాక్ తన వాచ్‌లిస్ట్‌లో చేర్చడాన్ని తప్పుబట్టింది. వారిలో ప్రత్యేక దేశం కోసం పోరాడే వారిని కూడా చేర్చిందని.. ఇది వారి హక్కులను పూర్తిగా కాలరాయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమ్నెస్టీ దక్షిణాసియా రీజనల్ డైరెక్టర్ బాబూ రామ్ మాట్లాడుతూ.. ప్రత్యేక దేశం కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న బలోచ్ ప్రజలను పాక్ ఉగ్రవాదులుగా చిత్రీకరిస్తోందన్నారు. దీనివల్ల వారి స్వేచ్ఛ, గోప్యత, ఉద్యమానికి సంబంధించిన ప్రాథమిక హక్కులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.

**అఫ్గాన్-పాక్ బోర్డర్ మూసివేత ఎఫెక్ట్..**
**కిలో టమాటా ధర 600 పాకిస్థానీ రూపాయలు**

పాక్ తన వాచ్‌లిస్ట్‌లో పలువురు మహిళా బలోచ్ కార్యకర్తల పేర్లను కూడా చేర్చి.. తన హద్దులను దాటిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనివల్ల వారు కఠినమైన పర్యవేక్షణ, ప్రయాణ ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని, వారి బ్యాంకు ఖాతాలు కూడా ఫ్రీజ్ అవుతాయని పేర్కొంది. బలోచ్ ఉద్యమకారులకు వ్యతిరేకంగా పాక్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రశ్నించే అవకాశం కూడా వారికి లేకుండా ఉండేందుకు ఉగ్రవాద నిరోధక చట్టాలను ఉపయోగిస్తోందని తెలిపింది. పాక్ చేస్తున్న ఇటువంటి కుట్రలను అడ్డుకోవాలంటే అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలకు అనుగుణంగా ఆ దేశం ఉగ్రవాద నిరోధక చట్టాలను సవరించాలని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ డిమాండ్ చేసింది. బలోచిస్థాన్ ప్రాంతాన్ని ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేయడం కోసం బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఏర్పడింది. పాక్‌లోని అత్యధిక ఖనిజ నిల్వలున్న ప్రావిన్స్‌గా బలోచిస్థాన్‌ను పేర్కొంటారు. ఇక్కడ చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయువు తదితర వనరులు పుష్కలంగా ఉన్నాయి. దీంతో ప్రత్యేక దేశం కోసం బలోచ్ ప్రజలు దశాబ్దాలుగా పోరాడుతున్నారు.

## మూన్‌లైటింగ్ ఆరోపణలు.. అమెరికాలో భారతీయుడికి 15 ఏళ్ల జైలు శిక్ష!

భారత సంతతికి చెందిన మెహుల్ గోస్వామి అనే వ్యక్తి అమెరికాలో అరెస్టయ్యాడు. మూన్‌లైటింగ్ చేయడమే అతడి అరెస్టుకు కారణం. ఒక వ్యక్తి సాధారణ ఉద్యోగ సమయం తర్వాత కూడా మరో ఉద్యోగం చేయడాన్ని మూన్‌లైటింగ్ అంటారు. అసలేం జరిగిందంటే.. న్యూయార్క్ వాసి అయిన గోస్వామి న్యూయార్క్ స్టేట్ ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సర్వీసెస్‌లో పనిచేస్తున్నాడు. ఇది అతడి ప్రాథమిక ఉద్యోగం. ఈ సమయంలో అతడు మాల్టాలోని గ్లోబల్‌ఫౌండ్రీస్ సెమీకండక్టర్ కంపెనీలో కాంట్రాక్టర్‌గా కూడా విధులు నిర్వహిస్తున్నాడు. 2022 నుంచి అతడు ఇందులో కాంట్రాక్టర్‌గా ఉన్నాడు. ఇ మెయిల్‌ల ఆధారంగా గోస్వామి మూన్‌లైటింగ్‌కు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. రాష్ట్ర నిధుల్లోంచి దాదాపు రూ.44 లక్షలు దొంగతనం కూడా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వర్తించాల్సిన సమయంలోనే.. ప్రైవేటు కంపెనీ కోసం పనిచేస్తుండటంతో అక్టోబరు 15న అధికారులు అతడిని అరెస్టు చేశారు. 'నిజాయతీగా సేవ చేసేందుకే ప్రభుత్వ ఉద్యోగులకు ఆ బాధ్యతలు అప్పగిస్తారు. గోస్వామి దాన్ని తీవ్రంగా ఉల్లంఘించాడు. రాష్ట్రం కోసం పనిచేస్తున్నా అని చెప్పుకుంటూ.. మరో కంపెనీ కోసం పూర్తి సమయం కేటాయించాడు. ఇది పన్ను చెల్లింపుదారుల డబ్బుతో సహా ప్రజా వనరులను దుర్వినియోగం చేయడమే' అని ఇన్‌స్పెక్టర్ జనరల్ లూసీ లాంగ్ పేర్కొన్నారు. ఇటీవల అధికారులు గోస్వామిని కోర్టులో హాజరుపరచగా.. అతడు బెయిల్ లేకుండానే విడుదలయ్యాడు. అయితే, కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతుంది. ఇందులో నేరం రుజువైతే అతడికి 15 ఏళ్లు జైలు శిక్ష పడుతుంది. ఇక, గోస్వామి అరెస్టు నేపథ్యంలో మూన్‌లైటింగ్ గురించి మరోసారి చర్చ జరుగుతుంది.

## స్వేచ్ఛా హక్కులపై భారత్‌కు ఐక్యరాజ్య సమితి సూచన

మైనారిటీల రక్షణ, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులను కాపాడేందుకు భారత్ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్‌గా ఉన్న స్విట్జర్లాండ్ వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్ గట్టిగా స్పందించారు. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఐరాస నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించలేవని స్పష్టం చేశారు. ఐరాస 80వ వార్షికోత్సవం సందర్భంగా పోస్టల్ స్టాంపు విడుదల చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వివాదాల యుగంలో శాంతి అవశ్యమని జైశంకర్ అన్నారు. ప్రస్తుతం ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లోకి వెళుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో ఐక్యరాజ్య సమితిలో అంతా సరిగా లేదని అన్నారు. ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని పిలుపునిచ్చారు. ఐక్యరాజ్య సమితిలో మార్పులు జరిగేలా సంస్కరణలు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఐక్యరాజ్య సమితికి భారత్ ఎప్పుడూ బలమైన మద్దతుదారుగానే ఉంటుందని, అలాగే కొనసాగుతుందని తెలిపారు. కానీ ఐక్యరాజ్య సమితి నిర్ణయాలు దాని సభ్యత్వాన్ని, ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించవని వ్యాఖ్యానించారు. జాత్యాహంకారం, వివక్ష, విదేశీయులపై విద్వేషం వంటి అంతర్గత సవాళ్లను స్విట్జర్లాండ్ ఎదుర్కొంటున్న సంగతిని ఆయన ప్రస్తావించారు.


# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి....

**ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి..**




**ఉదయగిరి అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్)** తుఫాను ప్రభావంతో ఉదయగిరి నియోజకవర్గంలో ఎడగారులో పంటలు సాగు చేసిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారు పేర్కొన్నారు. వర్షాలతో నియోజకవర్గవ్యాప్తంగా వరి, మిర్చి, ఆకుకూరలు, పత్తి, వేరుశెనగ, సజ్జ తదితర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు రైతులు తెలుపుతున్నారని, చేతికొచ్చిన పంట నీటి పాలైందని ఆవేదనగా ఉన్నారన్నారు. పంటసాగు కోసం వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు ప్రస్తుత వర్షాలతో పంట నష్టపోయి అప్పుల పాలవుతారని, పంట నష్టాలను సమగ్రంగా వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలు చేసి నష్టపోయిన ప్రతి రైతును గుర్తించాలన్నారు.చేతికి అందివచ్చిన పంటకు నష్టం జరగడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎరువులు కూడా సక్రమంగా అందక రైతులు ఎన్నో ఇబ్బందులు పడి పంటలు పండించారని, ఆరుగాలం శ్రమించి కష్టపడి ఎడగారు సాగు చేసిన పంటలు తుఫాను వర్షాలతో దెబ్బతిన్నాయని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో వేల ఎకరాల్లో వరి, మిర్చి,ఆకుకూరలు, పత్తి పంట, సజ్జ, వేరుశెనగ పంటలు దెబ్బతిన్నట్లు అధికారిక లెక్కల ద్వారా తెలిసిందని, అయితే అధికారులు మరోమారు క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించి ఏ ఒక్క రైతు నష్టపోకుండా ప్రతి రైతుకు సంబంధించిన ప్రతి పంటను పక్కగా అంచనాలు తయారుచేసి సమగ్ర నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించి నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా కృషి చేయాలన్నారు .నష్టపోయిన ప్రతి రైతుకు పంటకు సరైన నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు:( అక్టోబర్ 24** ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ శుక్రవారం జూలకంటి వారి వివాహ మహోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని, గుంటూరులోని శ్రీ కన్వెన్షన్లో గౌతమ్ రెడ్డి, డాక్టర్ తేజశ్వినిరెడ్డిల నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రహదారి సమస్యను పరిష్కరించండి



**శిరివెళ్ల అక్టోబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్** శిరివెళ్ల మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో తమ నివాసాలకు ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు అధికారులను కోరారు. గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ప్రధాన రహదారిలో మట్టి తోలి ఆక్రమణకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు మరియు వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే ఆస్కారం ఉందని అధికారులను కోరారు. గ్రామంలో పూర్వం నుండి ఉన్న రహదారి విస్తీర్ణం ఎంత ఉందో అంతవరకు ఆక్రమణకు గురి కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకొని పబ్లిక్ మరియు నివాస ప్రాంత ప్రజలు అసౌకర్యానికి గురి కాకుండా చూడాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ అధికారులపై ఉందని వారు విజ్ఞప్తి చేశారు.

## కర్నూలు బస్సు ప్రమాదం పై తీవ్ర దిగ్భ్రాంతి అయిన వైఎస్ఆర్సి రాష్ట్ర విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డి.



**గోపవరం అక్టోబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్)** శుక్రవారం నాడు.బస్సు ప్రమాదంపై రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డి దిగ్భ్రాంతి చెందాడు కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదంలో పలువురు సజీవదహనం కావడంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాదకర ఘటన తనను కలిచి వేసిందని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఆయన, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అలాగే, చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు తక్షణమే ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎడ్యు ఐకాన్ అవార్డు అందుకున్న స్వర్ణ భారతి కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ




**తాళ్లపూడి, అక్టోబర్ 24 ,ప్రజా జ్యోతి న్యూస్** విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న వారికి "స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్, నిషా అపుస్మా, ట్రస్మా తో కలసి మల్ల బ్యూరో ఆఫ్ చైల్డ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ వారు దేశ వ్యాప్తంగా అందించే ఎడ్యు ఐకాన్ 2025 అవార్డును గురువారం విశాఖపట్నం లో హెూటల్ ఫెయిర్ ఫీల్డ్ మ్యారియట్ నందు విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి భరత్, నిసా అధ్యక్షులు కుల భూషణ్ శర్మ, అపుస్మా చీప్ మెంటర్ కృష్ణారెడ్డి, మల్ల బ్యూరో అధ్యక్షులు మల్ల రాము నాయుడు, మల్ల శ్రీవాణి చేతుల మీదుగా అవార్డు అందుకున్న స్వర్ణ భారతి స్కూల్ డైరెక్టర్ కరస్పాండెంట్ పేరిచర్ల రామ కృష్ణరాజు

## ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ విస్తృత వాహన తనిఖీలు



**అక్టోబర్ 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూర్ రూరల్ పరిధిలో కొత్తపల్లి సర్కిల్ ,దువ్వూరు సర్కిల్ మరియు జమ్మల మడుగు సర్కిల్ ల లో సిఐ నాగభూషణ్ ఆధ్వర్యంలో ఎస్ఐ లు అరుణ్ రెడ్డి ,కేసీ రాజు మరియు సిబ్బంది తోటి విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. సరియైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించడ మైనది . మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి ఉంటుంది అని సిఐ నాగభూషణ్ తెలిపారు. ఈ తనిఖీలలో రెండు డ్రంక్ డ్రైవ్ కేసులు కూడా నమోదు చేయడమైనది. ప్రజలను చట్టాన్ని పాటించి, సురక్షితంగా డ్రైవ్ చేయాలని సిఐ నాగభూషణ్ కోరారు.

## కొత్త కరెంట్ కనెక్షన్ ఇక చిటికెలో ఏపీలో అమల్లోకి కొత్త విధానం




**అక్టోబర్ 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** తక్షణ కనెక్షన్: దరఖాస్తు చేసిన వెంటనే, రోజుల తరబడి నిరీక్షణ లేకుండా కనెక్షన్ పొందేలా ప్రక్రియను సులభతరం చేశారు. సైట్ ఇన్స్పెక్షన్, ఎస్టిమేషన్ రద్దు: 150 కిలోవాట్ల వరకు విద్యుత్ కనెక్షన్లకు గతంలో తప్పనిసరిగా ఉన్న సైట్ ఇన్స్పెక్షన్ (స్థల పరిశీలన), ఎస్టిమేషన్ (ఖర్చు అంచనా) ప్రక్రియలు పూర్తిగా తొలగిపోయాయి. ఫిక్స్డ్ చార్జీలు: ఇకపై ముందుగానే నిర్ధారించిన ఫిక్స్డ్ చార్జీలను (నిర్దేశిత రుసుము) అమలు చేస్తారు. పారదర్శకత: అంచనాల పేరుతో జరిగే జాప్యాన్ని, అవకతవకలను నివారించి, పారదర్శక సేవలు అందించడం ఈ విధానం లక్ష్యం. కొత్త విధానం ఎలా పనిచేస్తుంది: దరఖాస్తు: వినియోగదారులు దరఖాస్తు చేస్తారు. లోడ్ ఎంపిక: వారికి కావాల్సిన లోడ్ను (విద్యుత్ సామర్థ్యం) ఎంచుకుంటారు. రుసుము చెల్లింపు: ఎంపిక చేసిన లోడ్ను బట్టి నిర్దేశిత/ఫిక్స్డ్ రుసుమును దరఖాస్తు సమయంలోనే చెల్లిస్తారు. తక్షణ మంజూరు: ఎలాంటి ఆలస్యం లేకుండా, వెంటనే కనెక్షన్ మంజూరు అవుతుంది.

## విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటుకి బీజం వేసింది వైయస్ జగన్

**ఇప్పుడు క్రెడిట్ కొట్టేయడానికి గగ్గోలు పెట్టొద్దు చంద్రబాబు.. ఏపీ ప్రజలకి అంతా తెలుసు**



**మైలవరం:ప్రజా జ్యోతి రిపోర్టర్:**అదానీ డేటా సెంటర్ అంటే జగన్ గారి పేరు వస్తుంది కనుక దాన్ని గూగుల్ డేటా సెంటర్ పేరుతో ప్రచారం చేస్తున్నారు. విశాఖపై ఎన్నికల ముందు విష ప్రచారం చేసి, అధికారంలోకి వచ్చాక విశాఖ ప్రపంచాన్ని తలదన్నే నగరం అని అంటున్నారు టి.ఎల్ రాజు ప్రభుత్వం పైన మండిపడ్డారు.ఈ సందర్బంగా నే టి.యల్ రాజు మాట్లాడుతూ,విశాఖపట్నంలో డేటా సెంటర్ కోసం సింగపూర్ నుంచి సబ్సి సముద్ర భూగర్భంలో కేబులు వేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం తరఫున 0 2021 మార్చి 9న సింగపూర్ ప్రభుత్వానికి రాసిన లేక,నోయిడాలో ఆదాని ఎంటర్ప్రైజెస్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం 4.46 లక్షలు ల చదరపు అడుగులు గూగుల్ అనుబంధ సంస్థ రైడాన్ ఇన్ఫోటెక్ లీజుకు తీసుకొని 2022 అక్టోబర్ 11న టైమ్స్ ఆఫ్ ఇండియా వచ్చిన పథకం ఇది అదానీ గ్రూప్ గూగుల్ కలిసి డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని అప్పట్లోనే చెప్పారు. విశాఖలో డేటా సెంటర్ తో పాటు 24 990 ఉద్యోగాలు కల్పించే లాగా ఐటీ బిజినెస్ పార్క్, ఐటీ సంస్థలు స్కిల్ యూనివర్సిటీ, రిక్యుయేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని సమస్తకు శరత్తులు విధించిన నాటి వైయస్ జగన్ ప్రభుత్వం.గూగుల్ తో కలిసి విశాఖపట్నంలో అతి పెద్ద డేటా ఏర్పాటు చేయనుండటం గర్వంగా ఉందని ఆదా అని అధినేత గౌతమ్ ఆదాని ఎక్స్ లో పెట్టిన పోస్ట్. విశాఖలో డేటా సెంటర్ ను ఆదాని సమస్త నిర్మిస్తుందని ఆ సంస్థకు భూమి అప్పగించాలంటూ నెలలో గూగుల్ సమస్త ప్రతినిధి అలెగ్జాండర్ స్మిత్ రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కు రాసిన లేక.విశాఖ లో డేటా సెంటర్ కృషి చేసింది మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి అని పత్రికా ప్రకటనకు టి. ఎల్ రాజు వాలంటరీ విభాగం వింగు అధ్యక్షులు మైలవరం నియోజకవర్గం తెలియజేశారు.

## గోపవరం బద్వేలు ఎమ్మార్వోలతో కలిసి వర్షంతో జలమైన మున్సిపాలిటీ రోడ్లను పరిశీలించిన బద్వేల్ రెవెన్యూ ఆర్డీవో



**గోపవరం అక్టోబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్)** శుక్రవారం నాడు పర్యటించిన అధికారులు. 23 తేదీన గురువారం రాత్రి కురిసిన వర్షంనకు మున్సిపాలిటీ పరిధిలో ని జలమయమైన రోడ్లు ను మరియు నివాస ప్రాంతాలను బద్వేల్ రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ , బద్వేలు, గోపవరం మండల తహసిల్దార్లు మరియు మున్సిపల్ కమిషనర్, తో కలిసి బద్వేలు లో పలు ప్రాంతాల్లో పరిశీలించి జలమైన రోడ్లు తో ప్రజలకు రాకపోకలు చాలా ఇబ్బంది పడడం చూసి ఈ సమస్యకు పరిష్కారం చూప లాని వారితో కలిసి పర్యటించి తగు సూచనలు చేయడంతో పాటు మహమ్మద్ కాలనీలో నిల్వ ఉన్న నీటిని భాకరాపేట చెరువులోనికి వెళ్ళుటకు అవసరమైన పనులను జెసిబిల సహాయంతో చేయించడం జరిగింది..

## మంత్రి నాదెండ్ల మనోహర్‌తో తాతయ్య గుంట గంగమ్మ గుడి బోర్డు సభ్యుల భేటీ

**పద్మావతి గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వక కలయిక**



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు, జనసేన పార్టీ పి.ఎ.సి. చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారిని తాతయ్య గుంట గంగమ్మ దేవస్థానం పాలకమండలి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.తిరుపతి పర్యటన నిమిత్తం విచ్చేసిన మంత్రి మనోహర్ గారు, స్థానిక పద్మావతి గెస్ట్ హౌస్లో బస చేశారు. ఈ సందర్భంగా, తాతయ్య గుంట గంగమ్మ గుడి బోర్డు మెంబర్లు ప్రత్యేకంగా మంత్రిని కలవడానికి వచ్చారు.దేవస్థానం బోర్డు సభ్యులు మంత్రి నాదెండ్ల మనోహర్ గారికి స్వాగతం పలికి, శాలువాతో సత్కరించి, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ భేటీ మర్యాదపూర్వకంగా సాగినట్లు సమాచారం. ఈ సందర్భంగా మంత్రి గారితో దేవాలయ అభివృద్ధి, స్థానిక అంశాలపై చర్చించి ఉండవచ్చునని తెలుస్తోంది.మంత్రిని కలిసిన వారిలో పాలకమండలి సభ్యులు ఎవరు ఉన్నారనే పూర్తి వివరాలు తెలియకపోయినా, ఈ కలయికను దేవస్థానం వర్గాలు ధృవీకరించాయి.

# కర్నూలు బస్సు ప్రమాద దుర్ఘటన, దురదృష్టకరం.....





**అత్యంత బాధాకరం..**
**ఎమ్మెల్యే కాకర్ల సురేష్**
**కర్నూలు బస్సు ప్రమాదంలో వింజమూరు మండలం గోళ్ల వారిపల్లె గ్రామానికి చెందిన నలుగురు మృతి..!**
**ఒకే కుటుంబానికి చెందిన భార్యాభర్త ఇద్దరు పిల్లలు సజీవ దహనం..!**
**గోళ్ల వారి పల్లెలోని వారి కుటుంబాన్ని పరామర్శించిన ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్..!**
**జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో మాట్లాడి, పార్థివ దేహాలను తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే..!**
**బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకొని సొంత కుటుంబంగా చూసుకుంటా .. ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!**

**వింజమూరు అక్టోబర్ 24(ప్రజా జ్యోతి న్యూస్)** హైదరాబాదు నుండి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాద దుర్ఘటన.. దురదృష్టకరమని, అత్యంత బాధాకరమని, ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వింజమూరు మండలం గోళ్ల వారిపల్లె గ్రామానికి చెందిన, గోళ్ల మాలకొండయ్య, సుశీల దంపతుల కుమారుడు గోళ్ల రమేష్(31) ఆయన భార్య అనూష (27) వారి కుమారుడు శశాంత్ (7) కుమార్తె మన్విత్ (4) బస్సు ప్రమాదంలో మృతి చెందారు. ప్రమాద విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్, శుక్రవారం ఉదయం గోళ్ల వారిపల్లె గ్రామానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సంఘటన ఎలా జరిగింది. కుటుంబ వివరాలను సేకరించారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీతో ఫోన్ ద్వారా మాట్లాడి, డీఎన్ఏ టెస్టులకు సంబంధించి ఏర్పాట్లు చేసే విధంగా చూడాలని తెలిపారు. ఇక్కడ నుండి కర్నూలుకు పంపించేందుకు ప్రభుత్వ వాహనంతో పాటు, పోలీస్ కానిస్టేబుల్ ను పంపించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోళ్ళ మాలకొండయ్య, సుశీల దంపతుల, కుమారుడు, రమేష్ కోడలు అనూష ఇద్దరు పిల్లలు శశాంత్, మాన్విత్, ప్రమాదంలో మృతి చెందినట్లు తెలిపారు. వారిని మాలకొండయ్య కు ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు కాగా కుమారుని కుటుంబం మొత్తం నలుగురు బస్సు ప్రమాదంలో మృతి చెందినట్లు తెలిపారు. గోళ్ల మాలకొండయ్య కుమార్తె ధనమ్మ కుమార్తె అనూషను తమ కుమారుడు రమేష్ కు ఇచ్చి వివాహం చేసినట్లు తెలిపారు. ధనమ్మకు కూతురు కొడుకు ఉండగా, కొడుకు అనారోగ్యం కారణంతో చనిపోయాడని, ఇటీవల భర్త గుత్తా శ్రీనివాసులు చనిపోగా, ఈరోజు బస్సు ప్రమాదంలో కుమార్తె కూడా మృతి చెందినట్లు తెలిపారు. ఇటువంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరమన్నారు. వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని, ఎమ్మెల్యే తెలిపారు. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా ఉన్న ఈ కుటుంబానికి ప్రభుత్వ పరంగా మరియు నేను సొంత కుటుంబం లాగా చూసుకుంటానని తెలిపారు. రమేష్ వ్యాపార రీత్యా బెంగళూరులో ఉండగా, దీపావళికి సొంత గ్రామానికి వచ్చి, దీపావళి పండుగ చేసుకొని వెళ్లారని, ఇంతలోనే ఈ దుర్ఘటన జరగడం, అత్యంత బాధాకరమన్నారు. దుత్తలూరు మండలం కొత్తపేట గ్రామానికి చెందిన రమేష్, కుటుంబంతో కలిసి, ఈ కుటుంబం, టూర్ కు వెళ్లారని, టూరు ముగించుకొని బెంగళూరు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. కొత్తపేటకు చెందిన రమేష్ భార్య ఇద్దరు బిడ్డలు బస్సులో నుండి దూకారని, వీరిని కూడా కాపాడే క్రమంలో, ఒక్కసారిగా బస్సులో తొక్కిసలాట జరగడంతో కాపాడలేకపోయినట్లు రమేష్ తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జరిగిన బస్సు ప్రమాద సంఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, వారితో కూడా నేను మాట్లాడడం జరిగిందని, కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఎమ్మెల్యే ఘన నివాళులర్పించారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బస్సు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామం శోకసముద్రంలో మునిగిపోయింది. విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, చాకలి కొండ గ్రామ నాయకులు, స్థానిక నాయకులు ఉన్నారు.

## కార్పొరేట్ సెలూన్ షాపులను తొలగించాలని మాదిగ దండోరా రాష్ట్ర కార్యదర్శి కేఎల్. స్వామి దాస్ మాదిగ డిమాండ్



**గుంతకల్లు అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో కార్పొరేట్ సెలూన్ షాపులను తొలగించాలని మాదిగ దండోరా రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ డిమాండ్ చేశారు. గుంతకల్లు పట్టణం నందు కార్పొరేట్ సెలూన్స్ షాపులను తొలగించాలనే డిమాండ్ చేస్తూ,క్షవర వృత్తిదారుల సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరవధిక నిరాహార దీక్ష గురువారం నాలుగవ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలకు గురువారం మాదిగ దండోరా రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిన్నా మాదిగ, మండల ఉపాధ్యక్షులు జయరాం మాదిగ,మల్లికార్జున మాదిగ,మద్దిలేటి మాదిగ రామాంజనేయులు మాదిగ, గుంతకల్లు గోవిందు మాదిగలు తదితరులు హాజరై రిలే దీక్షలకు మాదిగ దండోరా రాష్ట్ర కమిటీ తరపున సంపూర్ణ మద్దతు తెలుపడ మైనది. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాదిగ మాట్లాడుతూ మంగలి కులస్తులు చాలా మంది కుటుంబాలు క్షవరవృత్తిని నమ్ముకుని గుంతకల్లు పట్టణం లో జీవనం సాగిస్తున్నాయి అయితే చీప్ అండ్ బెస్ట్ పేరుతో కార్పొరేట్ సెలూన్స్ షాప్ లను కొందరు అగ్ర కులస్తులు ఇతర రాష్ట్రాల నుంచి గుంతకల్లు కు వలస వచ్చి పట్టణం నందు కార్పొరే ట్ సెలూన్స్ షాపులను ఏర్పా టు చేసి,క్షవర వృత్తి పై ఆధార పడి జీవిస్తున్న మంగలి కులస్తుల జీవన విధానానికి వారి ఉపాధికి కార్పొరేట్ సెలూన్స్ షాపులు ఇక్కడికి వచ్చి మంగలి కులస్తులకు ఇబ్బందులకు గురి చేయుచు న్నాయి.కావున స్థానిక గుంత కల్లు నందు క్షవర వృత్తి ని నమ్ముకొని,చిన్నచిన్న మంగళ షాపులు చిన్న బంకులు,ఏర్పా టు చేసుకొని జీవనం చేయు చున్న స్థానికులకు వ్యాపారం లేక కూలి పని లేక బంకులు మూసివేసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని ఈ కార్పొరేట్ సెలూన్స్ ఏర్పాటు చేయడం వల్ల వారి జీవన విధానానికి, వారి ఆర్థిక విధానానికి వారి కుటుంబాలకు ఇబ్బంది కలుగుతుందని దాదాపు 45 రోజుల నుండి,వివిధ రూపాల లో అధికారులుకు,అర్జీలు ఇవ్వడం,స్థానిక ప్రజాప్రతినిధి ఎమ్మెల్యే కి అర్జీ ఇవ్వడం జరిగింది.ఈ పోరాటానికి గుంతకల్లు లో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు ,సిపిఎం సిపిఐ వామపక్ష పార్టీలు కుల సంఘాలు,ప్రజా సంఘాల నాయకులు మాదిగ దండోరా రాష్ట్ర కమిటీ తరపున సంపూ ర్ణ మద్దతును వీరి పోరాటానికి సంఘీభావం తెలపడం జరిగిం ది.స్థానిక ఎమ్మెల్యే కూడా కార్పొరేట్ సెలూన్స్ షాపులను తొలగించడానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, క్షవర వృత్తి దారుల సంఘం జిల్లా కన్వీనర్ భజంత్రీ శ్రీనివాసులు,పట్టణ అధ్యక్షులు బెలగంటి లక్ష్మీనారాయణ, తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోశాధికారి బ్రహ్మ,కార్యదర్శి శంకర్, మంగలి కులస్తులు లీలా కుమార్,మంగలి అంజి, మంగలి బాల,మంగలి శివకుమార్,మంగలి వీరాంజనేయులు,మంగలి రామాంజనేయులు,మంగలి కృష్ణ, కార్యవర్గ సభ్యులు అజయ్ కుమార్,సిపిఎం కార్యదర్శి మారుతి ప్రసాద్, తిమ్మప్ప,మాదిగ పెద్దన్న, మాదిగ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల సమావేశం





**ముఖ్య అతిథిగా జిల్లా,రాష్ట్ర నాయకులు హాజరు.**
**బీజేపీ లో చేరిన బాలమణికంఠ**

**కుక్కునూరు,ప్రజా జ్యోతి, అక్టోబర్ 24 :** కుక్కునూరు లో జరిగిన బీజేపీ మండల సమావేశం లో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలా కిషోర్,జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టారని వాటిని ప్రజలు చక్కగా ఉపయోగించే పనిలో ఉండాలని అన్నారు.ఉచిత గ్యాస్,పీ యం కిసాన్,ఉచిత బియ్యం,మరుగుదొడ్లు,పోలవరం నిధులు ఇలా అనేక రకాలుగా కేంద్రం ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని అన్నారు. అనంతరం పార్టీలోకి పలు కార్యకర్తలను ఆహ్వానించారు.ఈ సందర్భంలో కార్యకర్తలు వారికున్న సమస్యలను పార్టీ పెద్దలకు విన్నవించారు. పోలవరం సాకుతో అభివృద్ధి కి నోచు కోవటం లేదని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తూము వెంకన్న,జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోరగం వెంకట లక్ష్మీ,పార్లమెంట్ ఇంచార్జ్ కృష్ణ ప్రసాద్,కుక్కునూరు మండల నాయకులు వెలకం బాలక్రిష్ణ,వాడపల్లి లక్ష్మణా చార్యులు,బొల్లు ప్రసాద్, రాధాకృష్ణ,వెంకట నర్సయ్య, మండల కమిటీ సభ్యులు సతీష్,బిక్షమా చారి,రాముచారి,బొల్లు రాము,బాల మణి కంఠ,శేషగిరి,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కర్నూలు బస్ ప్రమాదంపై మన్నేటి వెంకటరెడ్డి తక్షణ స్పందన..

**డిఎన్ఏ పరీక్షలకు చర్యలు**



**కర్నూలు, అక్టోబర్ 24: (ప్రజా జ్యోతి న్యూస్)** కర్నూలు వద్ద జరిగిన ఘోర బస్ ప్రమాదం ఉదయగిరి నియోజకవర్గాన్ని విషాదంలో ముంచింది. ఈ ప్రమాదంలో వింజమూరు మండలం చాకలికొండ పంచాయతీ గోళ్లవారిపల్లెకు చెందిన గోళ్ల రమేష్, గోళ్ల అనూష దంపతులు, వారి ఇద్దరు చిన్నారులు మన్విష్, మన్విత్ దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటనపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉదయగిరి నుంచి బెంగళూరు వెళ్తున్న సమయంలో ప్రమాద సమాచారం తెలుసుకున్న ఆయన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు సమాచారం అందించి, ఆయన ఆదేశాల మేరకు సంబంధిత అధికారులతో సంప్రదించి మృతదేహాలకు డిఎన్ఏ పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు."ఒకే కుటుంబం నిండుగా నష్టపోవడం హృదయవిదారకమైన విషయం. ఈ వార్త నన్ను తీవ్రంగా కలిచివేసింది," అని వెంకటరెడ్డి అన్నారు. మృతుల కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. "ప్రభుత్వం అన్ని విధాలుగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటుంది. తెలుగుదేశం పార్టీ కూడా వారికి అండగా నిలుస్తుంది," అని ఆయన హామీ ఇచ్చారు.ం


## కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో వింజమూరు మండలంలోని మృతులకు సంతాపం తెలిపిన......బాబు





**ఉదయగిరి అక్టోబర్ 24(ప్రజా జ్యోతి న్యూస్)** కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నెల్లూరు జిల్లా వింజమూరు మండలం చాకలి కొండ పంచాయతీ పరిధిలోని గొల్లవారిపల్లె చెందిన ఒకే కుటుంబ సభ్యులు నలుగురు మృతి చెందడం నాకు తీ తీవ్ర ఆవేదనకు గురి చేసినది వారు మృతి చెందడం అత్యంత బాధాకరం ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని కోరుకుంటున్నాను వారి మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్పీ మాజీ చైర్మన్ పి చంచల బాబు యాదవ్.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** కళ్యాణదుర్గం నియోజకవర్గం కుదుర్పి మండలం కుందుర్పి గ్రామానికి చెందిన సజ్జల శ్రీనివాసులు కుమారుడు సజ్జల కిషోర్ గార్లదిన్నె మండలం ముకుందాపురం గ్రామనికి చెందిన సుబ్బారాయుడు కళావతి కూతురు మానస ల వివాహం అనంతపురం జిల్లా కేంద్రం లో రజాక్ పంక్షన్ హాల్ లో అంగరంగా వైభవంగా జరిగింది.ఈ వివహనికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు,శింగనమల టీడీపీ మాజీ జడ్పీటీసీ షాలిని చితంబర దొర,జెన్నే కృష్ణవేణి, ఎస్విజీ బోర్వెల్ లక్ష్మణమూర్తి, పాలేకరి సంక్షేమ సంఘం మాజీ డైరెక్టర్ పరంధామ,గార్లదీన్నే మండల వైసీపీ సోషియల్ మీడియా కన్వీనర్ గండ్ల గంగాధర్,సజ్జల భాస్కర్,మాజీ సర్పంచ్ పెద్ద నరసింహప్ప,మల్లికార్జునప్ప,పెన్నోబులేశప్ప రామమూర్తి నాయుడు,సజ్జల దిలీప్, శరత్, మళ్ళీ ,సత్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు ఆర్థిక సాయం



**గుంతకల్లు అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):**స్థానిక కొనకొండ్ల గేటు దగ్గర గుడారాల్లో నివాసం ఉంటున్న తల్లి తండ్రి లేనటు వంటి ఆడబిడ్డకు అన్ని తామై చూసుకుంటున్న పెదనాన్న ఆ ఆడబిడ్డకు పెళ్ళి నిశ్చయం చేశాడు ఆర్థిక సహాయం కోసం గురువారం ఆనలుగురు సేవా సమితి మంజుల వెంకటేష్ ని ఆశ్రయించగా వెంటనే స్పందించి ఆడబిడ్డ పెళ్ళికి ఆర్థిక సాయంగా పదివేల రూపాయలు అందించటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చక్రపాణి, కార్యదర్శి మొండ్ల కేశవ, సాయి,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ కే పి డిగ్రీ కళాశాలలో ఘనంగా ఐక్యరాజ్యసమితి 80వ వార్షికోత్సవం




**గుంతకల్లు అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి (ఎస్కేపి) ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం ఐక్యరాజ్యసమితి 80 వ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ 1945లో స్థాపించ బడిన యునైటెడ్ నేషన్స్ ప్రపంచ శాంతి,అభివృద్ధి మరియు మానవ హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర ఐక్యరాజ్యసమితి పోషిస్తుందని ఆయన విద్యార్థులకు తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ. రవిశంకర్ శర్మ మాట్లాడుతూ ప్రపంచ ఐక్యత కు మరియు అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి యునైటెడ్ నేషన్స్ ఒక వేదికగా నిలుస్తోంది అని తెలియజేశా రు.రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎస్. దేవి చైతన్య మాట్లాడుతూ ఐక్య రాజ్యసమితి 80 సంవత్సరా లు మన భవిష్యత్తును కలిసి నిర్మిద్దాం అనే థీమ్ ను ఐక్య రాజ్యసమితి ఎంపిక చేసిందని ఈ థీమ్ ఐక్యరాజ్యసమితి చాటర్ అమల్లోకి వచ్చిన 80 వ వార్షికోత్సవాన్ని గుర్తు చేసుకునే ఉద్దేశంతో నిర్ణయిం చబడింది అని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అయిన నారాయణ,మహమ్మద్ జహీర్ ఉల్లా,రామకృష్ణ,తీర్థప్ప మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలియో నిర్మూలనపై కలెక్టర్ పిలుపు




**బాపట్ల అక్టోబర్ 24 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రతి సంవత్సరం అక్టోబర్ 24న జరుపుకునే ప్రపంచ పోలియో నిర్మూలన దినోత్సవంను పురస్కరించుకొని బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఐదు సంవత్సరముల లోపు ప్రతి చిన్నారికి పోలియో వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయాలని సూచించారు. జిల్లాలో ప్రతి సచివాలయం పరిధిలో నెలకు ఎనిమిది వ్యాక్సినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి, పుట్టిన వెంటనే ఒక మోతాదు, ఆపై ఒకటిన్నర నెల, రెండున్నర నెల, మూడున్నర నెల, 16 నెలల వయసులో మరియు ఐదు సంవత్సరాల వయసులో టీకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్రంలో 2008 తర్వాత పోలియో కేసులు నమోదు కాలేదని, 2014 నుంచి భారత్ పోలియో రహిత దేశంగా ప్రకటించబడిందని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రక్క దేశాల్లో పోలియో కేసులు నమోదవుతున్నందున జాగ్రత్త చర్యల భాగంగా 2024 వరకు పల్స్ పోలియో కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ పద్మావతి, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబి నివారణ అధికారి డాక్టర్ వి. సోమ్లా నాయక్, ఎన్.టి.ఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్, ఇతర వైద్య అధికారులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల, గిరిజనుల సమస్యలపై కలెక్టర్ దృష్టి



**బాపట్ల అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** విభిన్న ప్రతిభావంతులు మరియు గిరిజనుల సమస్యల అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి నెల 4వ శు క్రవారం నిర్వహించే ప్రత్యేక పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల అర్జీలను సానుభూతితో పరిశీలించి, సమయానుకూలంగా పరిష్కరించడమే తమ ప్రధాన బాధ్యతగా భావించాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు, గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని గుర్తుచేశారు. ప్రజల సమస్యల పరిష్కారం ద్వారా ప్రభుత్వంపై నమ్మకం మరింత బలపడుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ భావన, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ఆర్డీఓ గ్లోరియా, డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయమ్మ, డిపిఓ ప్రభాకర్‌రావు, డ్వామా పీడీ విజయలక్ష్మి, సిపిఓ ఎ.ఎస్.రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# అన్నమాచార్య ఇంజనీరింగ్ కాలేజీ వద్ద హిందూ సంఘాల నిరసన..





**చింతకొమ్మదిన్నె అక్టోబర్ 24(ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జరిగిన సంఘటనపై శుక్రవారం హిందూ సంఘాలు భారీగా ఆందోళన వ్యక్తం చేశాయి. అయ్యప్ప మాల ధరించిన ఒక విద్యార్థిని పై కళాశాల యాజమాన్యం ఫైన్ విధించి బయటకు పంపిన ఘటనపై ఆగ్రహం వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో బీజేపీ, బిజెవైఎం, జనసేన, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు మరియు కార్యకర్తలు కడప ఆర్టీవో కార్యాలయ సమీపంలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల వద్దకు చేరుకొని ముట్టడి చేపట్టారు తరువాత హిందూ సంఘాల ప్రతినిధులు కళాశాల ప్రిన్సిపాల్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థిని ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ క్షమాపణలు తెలిపారు. అయ్యప్ప మాల ధరించిన విద్యార్థులకు కళాశాలలో ప్రవేశం నిరాకరించబోమని భరోసా ఇచ్చారు.అలాగే ఈ వివాదానికి కారణమైన హెచ్‌ఓడీపై చర్యలు తీసుకుంటామని నవంబర్ 1వ తేదీ లోపు ఆమెను పదవి నుంచి తప్పిస్తామని ప్రిన్సిపాల్ హామీ ఇచ్చారు. నిర్ణీత సమయానికి చర్యలు తీసుకోకపోతే మళ్లీ ముట్టడి చేపడతామని హిందూ సంఘాల నాయకులు హెచ్చరించారు.

## ఎమ్మెల్యే వసంత! ఆనాడు అభివృద్ధికి వైకాపా పార్టీ సహకరించలేదన్నావ్. మరి ఈనాడు అభివృద్ధి ఎందుకు కుంటుపడింది.

**జనసేన పార్టీ రెబల్ అభ్యర్థి పులిపాక ప్రకాష్ ధ్వజం!**



**జి.కొండూరు:( అక్టోబర్ 24** ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు): మండల కేంద్రమైన జి.కొండూరులో జనసేన పార్టీ జిల్లా సెక్రెటరీ జనసేన పార్టీ రెబల్ అభ్యర్థి పులిపాక ప్రకాష్ బాబు ఇంటి ప్రాంగణంలో శనివారం విలేకరుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జనసేన పార్టీ రెబల్ అభ్యర్థి పులిపాక ప్రకాష్ బాబు మాట్లాడుతూ,2019 సంవత్సరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మైలవరం నియోజవర్గం నుండి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గెలుపొందారని ఆనాడు ఎమ్మెల్యేగా వసంత మైలవరం నియోజకవర్గంలో అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయమని గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రాధేయపడితే,సహకరించలేదని ఆనాడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ వైకాపా పార్టీపై దుమ్మెత్తి పోసారని ప్రకాష్ బాబు తెలిపారు. మరి ఈనాడు తెలుగుదేశం పార్టీలో మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యేగా చేస్తున్న అభివృద్ధి జపంతో అధికారంలోకి వచ్చిన వసంతకు నియోజవర్గ ప్రజలు నమ్మి 40 వేల పై చిలుకు మెజార్టీ ఇచ్చారని,అధికారంలోకి వచ్చి 17 నెలలు కావస్తున్న నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని పులిపాక ప్రకాష్ తెలిపారు. ఆనాడు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజవర్గం మూడు,నాలుగు రహదారులు గుంటలతో రోడ్లు అస్తమయంగా ఉన్నాయని అధికారంలోకి వచ్చి 17 నెలలకు కావస్తున్న ఈనాడు ఆ రహదారులు మరింత అగమగోచరంగా ఉన్నాయని ఆవేదన చెందారు. ప్రధానంగా జి.కొండూరు నుండి గంగినేని వరకు అలాగే మైలవరం నుండి వెల్వడం నూజివీడు రహదారి వరకు అలాగే శాంతినగర్ నుండి కవులూరు వరకు రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయని ప్రజలు,ప్రయాణికులు,పలు వాహనాలు ఈ దారిలో వెళ్లాలంటేనే భయపడుతున్నారని ప్రకాష్ బాబు తెలిపారు. అలాగే జి.కొండూరు మండల పరిధిలోని కందులపాడు వంతెన కూలిపోయి నాలుగు సంవత్సరాలు కావస్తుందని,కానీ నేటి వరకు వంతెన నిర్మాణం జరగలేదన్నారు. గతంలో తాత్కాలిక వంతెన కోసం 60 లక్షలు మంజూరు చేశారని నాలుగు రోజుల్లోనే తాత్కాలిక వంతెన నీటికి కొట్టుకుపోయిందని పైపులతో నిర్మించిన వంతెన కోసం 60 లక్షలు ఖర్చు పెట్టారని ప్రకాష్ బాబు ఆవేదన చెందారు.ఒక కోటి రూపాయలతో వంతెన నిర్మాణం చేయవచ్చునని, ఆనాడే ఆ కోటి రూపాయలు మంజూరు చేయిస్తే దీర్ఘకాలంగా వంతెన ఉపయోగపడేదని ప్రకాష్ బాబు తెలిపారు. మైలవరం నియోజవర్గంలో ఎమ్మెల్యే వసంత సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని,రెండు రోజులు గొల్లపూడి లోనూ...రెండు రోజులు మైలవరం పార్టీ ఆఫీసులో ఉంటూ నాయకులను మాత్రమే,తమను కలిసే అవకాశం కల్పిస్తూ, సామాన్య ప్రజలకు దూరం అవుతున్నారని ప్రకాష్ బాబు ధ్వజమెత్తారు.అలాగే నియోజవర్గంలో అన్ని ప్రతిపక్ష పార్టీ నేతలతో కలిసి నవంబర్ 7వ తేదీన ప్రజా సమస్యలపై నియోజకవర్గ అభివృద్ధిపై ఆందోళన చేయనున్నట్లు ప్రకాష్ బాబు తెలిపారు. ప్రతి ఒక్కరు ఆందోళన కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని పులిపాక ప్రకాష్ బాబు కోరారు.

## గుంతకల్లు పట్టణం ఇరానీ కాలనీలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్

**అనుమానితుల,పాత నేరస్తుల ఇళ్లు తనిఖీలు...గంజాయి, గుట్కా, అక్రమ మద్యం కట్టడి కోసం తనిఖీలు: సిఐ లు మనోహర్, మస్తాన్**



**గుంతకల్లు అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఇరానీ కాలనీలో ఒకటవ పట్టణ మరియు రెండవ పట్టణ సి.ఐ లు మనోహర్,మస్తాన్ ల ఆధ్వర్యంలో పోలీసులు గుట్కా, మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం కోసం కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాలతో ఆ కాలనీలోని అనుమాని తుల, పాత నేరస్తుల ఇళ్లు, ఆయా పరిసరాలలో అక్రమ సారా నియంత్రణ కోసం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గంజాయి, గుట్కా, అక్రమ మద్యం కట్టడి కోసం ఆ కాలనీలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించా రు. గంజాయి ,గుట్కా, అక్రమ మద్యం జోలికెళ్లి నా ... అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడినా చట్టపర మైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బస్సు దగ్ధమైన ఘటన తీవ్రంగా కలచివేసింది..

**ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 24** కర్నూలు జిల్లాలో బస్సు దగ్ధమైన ఘటన తీవ్రంగా కలచివేసింది.. కొందరు ప్రయాణికులు సజీవ దహనం అయ్యారన్న వార్త తెలిసి తీవ్ర ఆందోళనకు గురయ్యాను. ఇలాంటి దుర్ఘటన చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను. ఈ కష్ట సమయంలో వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. మృతుల కుటుంబాలకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుంది.ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## ఎపి ఎక్సైజ్ సురక్ష యాప్‌ను పరిశీలించిన...

**ఏపీ ఏపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 24** పోలవరం మండలం పోలవరం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్, పోలవరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు మద్యం దుకాణాలను శుక్రవారం సందర్శించి వినియోగదారులు మద్యం కొనుగోలు చేసే ముందు ఏపీ ఎక్సైజ్ సురక్ష యప్ ఉపయోగించి మద్యం బాటిల్ మీద ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి వినియోగదారులకు అమ్ముతున్నారు లేదో అని మద్యం దుకాణాలను పరిశీలించటం జరిగిందని ఆయన అన్నారు. ఆయన మాట్లాడుతూ... కల్తీ మద్యం గుర్తించేందుకు ప్రభుత్వం కొత్తగా ఎపి ఎక్సైజ్ సురక్ష యాప్ ఆవిష్కరించిందన్నారు. మద్యం ఒరిజినలా, కల్తీనా తనిఖీ చేసేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. ఈ యాప్ ప్రతి ఒక సామాన్యుడు సెల్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవచ్చున్నారు. మద్యం విక్రయించేటప్పుడు ప్రతి ఒక్క బాటిల్ తప్పని సరిగా స్కాన్ చేసి అమ్మకాలు జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు గునపర్తి. చిన్ని, నీటి సంఘం అధ్యక్షులు పాదం. ప్రసాద్, కాపు సంఘం అధ్యక్షులు సిద్దన. రామకృష్ణ, జనసేన నాయకులు బ్యాటరీలు పోసి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో. దంత వైద్య శిబిరం.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** పామిడి పట్టణంలోని. శ్రీ బావ సార క్షత్రియ కళ్యాణ మండపం లో పామిడి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనంతపురం లోని. ప్రఖ్యాత డెంటల్ హాస్పిటల్ ( సాయి నగర్ ) సౌజన్యంతో ఈనెల 26వ తేదీన ఆదివారం ఉచిత దంత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు క్లబ్ అధ్యక్షుడు కె. రఘువీర్ రావు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు దంత వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. ఈ దంత వైద్య శిబిరం నందు అన్ని రకముల దంత సమస్యలు చిగుళ్ల సమస్యలు దీర్ఘకాలిక దంత సమస్యలు ప్రముఖ దంత వైద్య నిపుణులు తో ఉచితంగా పరీక్షించబడును. దంత వైద్య శిబిరం నందు దంత పరీక్షలు అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేయబడును. దంత వైద్య శిబిరం నకు వచ్చిన అందరికీ ఉచితంగా టూత్ బ్రష్ లు టూత్ పేస్టులు ఉచితముగా ఇవ్వబడును. ఈ అవకాశాన్ని పామిడి మరియు చుట్టుప్రక్కల మండల ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకో వలసిందిగా కోరుచున్నాము.

# నూతన ఉపాధ్యాయులకు సత్కారం






**ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు** 2025 మెగా డీఎస్సీ నూతన ఉపాధ్యాయులకు జి కొండూరు మండలంలో నూతనంగా చేరిన ఉపాధ్యాయులకు డెమొక్రటిక్ పి ఆర్ టి యు వారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు డా.డి శ్రీను మాట్లాడుతూ నిరంతరం ఉపాధ్యాయులకు సేవలందించటమే డెమొక్రటిక్ పిఆర్టియు లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు ప్రభుత్వం మొదటి సంతకం తోనే డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయులను నియమించిందని అన్నారు జాతీయ సేవాదల్ పేరుతో ఉపాధ్యాయులకు సమాజానికి పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలియజేశారు జిల్లా అధ్యక్షులు డా. పి నాగరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరించడానికి ఎల్లవేళలా పనిచేస్తామని తెలియజేశారు అనంతరం నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులకు పిఆర్టియు నాయకులు మరియు విశిష్ట అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి పీవీ నరసింహారావు సర్వీసు రిజిస్టర్ ప్రోత్సాహక సర్టిఫికెట్ మరియు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు ఆర్ దేవిద్రాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ శ్రీనివాస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అక్బర్ పాషా జిల్లా నాయకులు ప్రసాద్ వాసు రేఖ నరసింహారావు రామారావు పూర్ణ నాగరాజు కిరణ్ విజయ్ వెంకటరావులతో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్.ఎం.పి క్లినిక్ సెంటర్ లపై తనిఖీలు నిర్వహించడంలో విఫలమైన అధికారులు




**బద్వేల్ అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలంలో దాదాపు 13 చోట్ల నిబంధనలకు వ్యతిరేకంగా ఆర్.ఎం.పి క్లినిక్ సెంటర్లు నడుపుతున్నారని వాటిపైన జిల్లా అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అట్లూరు మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం డివైఎఫ్ఐ జిల్లా నాయకులు విజయ్, ఉదయ్ కుమార్ లతో కలసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అర్హత లేకుండా డాక్టర్లని పేరుతో ఆర్ఎంపి క్లినిక్లు మండలంలో 13 మంది పైబడి నిర్వహిస్తూ ప్రజలకు వైద్యం చేస్తున్నారు నిబంధనల ప్రకారం నిర్వహించకుండా ఇంజక్షన్లు సెలైన్ బాటిల్ వంటివి ఇస్తూ మెడిసిన్స్ రాస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇంటిలోనే మెడికల్ షాపులో నిర్వహిస్తూ వైద్యం చేస్తున్నారని అలాంటి వారి పైన వైద్యశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు అలాగే ఆర్ఎంపీ డాక్టర్లు పేద మధ్యతరగతి చెందినటువంటి ప్రజలు తక్కువ ఖర్చు తగ్గుతుందని వారి దగ్గరికి వెళ్తే వారు ఇదే అదునుగా చూసి డోస్ ఎక్కువ ఉన్నటువంటి ఇంజక్షన్ వేసి వారి దగ్గర ఉన్నటువంటి డబ్బులను కాజేస్తున్నారని వారు తెలిపారు ఆర్.ఎం.పి సెంటర్ల దగ్గరకు వస్తే చిన్నపాటి జ్వరానికి టెస్టుల పేరుతో డయాగ్నస్టిక్స్ సెంటర్లతో ముందుగానే మాట్లాడుకొని వేలకు వేల రూపాయలు డబ్బులు గుంజుతున్నారు గతంలో ఈ ఆర్ఎంపీ డాక్టర్లు మండలంలో ప్రజలకు హైడోస్ ఇంజక్షన్లు వేసి ప్రజలు ఇబ్బందులు పడినటువంటి పరిస్థితులు గతంలో ఉన్నాయన్నారు వీరికి పబ్లిక్ గా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆర్ఎంపి బోర్డు పెట్టుకొని మెడికల్ షాప్ కు పర్మిషన్ లేకుండా ఇంటిలోనే మెడిసిన్ ఇస్తున్నారని వారు తెలిపారు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆర్ఎంపి క్లినిక్ సెంటర్లను కట్టడి చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు కనీసం వారిపై చర్యలు తీసుకునే పరిస్థితి కనబడడం లేదన్నారు తాత్కాలికంగా అప్పుడప్పుడు వచ్చి నోటీసులు ఇచ్చి వెళ్తున్నారు తప్ప వారి పైన ఎటువంటి చర్యలు తీసుకోకుండా వాళ్ళు ఇచ్చే మామూళ్లకేమన్నా లొంగిపోయారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి అన్నారు అలా కాకుండా నిజాయితీగా పనిచేస్తే వారి పైన చర్యలు ఎందుకు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు నిబంధనకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి క్లినిక్లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు ఇప్పటికైనా జిల్లా వైద్య శాఖ అధికారులు క్లినిక్ సెంటర్ లపై తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలియజేశారు.

# నెల్లూరు జిల్లాను అన్నిరంగాల్లో అగ్రపథంలో నిలుపుదాం

**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మంత్రి ఆనంతో కలెక్టర్ సమావేశం**



**అక్టోబర్ 24 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** అన్ని రంగాల్లో జిల్లాను అగ్రపథంలో నిలిపేందుకు అందరం కలిసి కృషి చేద్దామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నూతన కలెక్టర్ హిమాన్షు శుక్లా కు సూచించారు. శుక్రవారం నెల్లూరు సంతపేటలోని దేవాదాయ శాఖా మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే గత ఐదు రోజులుగా జిల్లాలో కురిసిన భారీవర్షాల ప్రభావం, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకున్న తక్షణ చర్యల వివరాలను కలెక్టర్ మంత్రికి వివరించారు. ముఖ్యంగా భారీ వర్షాల నేపథ్యంలో సోమశిల ప్రాజెక్ట్ ,తాగునీటి సరఫరా, విద్యుత్ అంతరాయం లేకుండా తీసుకున్న చర్యలు, ఎప్పటికప్పుడు డ్రైన్స్ పూడికతీయడంతో వాహనదారులు, పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆనం కలెక్టర్ కు సూచించారు.

# నెల్లూరులో మంత్రి ఆనంతో సమావేశమైన 20 సూత్రాల కమిటీ ఛైర్మన్ లంకా దినకర్.



**అక్టోబర్ 24 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నెల్లూరు పర్యటనలో భాగంగా నేడు... 20 సూత్రాల కార్యక్రమ ఛైర్మన్ శ్రీ లంకా దినకర్ గారు రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారి నివాసానికి చేరుకొని మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ విజన్ 2047 అమలులో మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారి స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధన దిశగా అమలు చేయనున్న పలు సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో అమలు జరుగుతున్న జాతీయ ఆహార భద్రత చట్టం, పూర్తి కావలసిన ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సూచికలు, పీఎం ధన ధాన్య కృషి యోజన ప్రయోజనాలు అమలు కావలసిన నాలుగు జిల్లాలో తీసుకోవాల్సిన చర్యలు మరియు నూతన దేవాలయాల నిర్మాణం కోసం మరియు పునర్నిర్మాణం కోసం నిధులు తదితర అంశాలపై విపులంగా వీరిరువురి మధ్య చర్చ జరిగింది.

## మండల సర్వసభ్య సమావేశ కార్యక్రమం ఏర్పాటు



**ఆళ్లగడ్డ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రోజున మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి ఎంపీడీవో నూర్జహాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ప్రస్తుతం భారీ వర్షాలు పడుతుండడంతో గ్రామాలలో రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని సమీక్షించాలని. ఎంపీడీవో అధికారులకు తెలిపారు. అనంతరం వైసీపీ నేత, మండల అధ్యక్షుడు గజ్జల రాఘవేంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన పి 4 సర్వే పని తీరుపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు శాఖల అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఈఓ శోభా వివేకవతి మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యత సాధిద్దాం.... ఎంపీడీవో భాగ్యలక్ష్మి.




**రుద్రవరం అక్టోబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్** సంపూర్ణ అక్షరాస్యత సాధించే దశగా ఉల్లాస్ అక్షరాస్యత వాలంటీర్లు కృషి చేయాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం పై వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ రుద్రవరం మండలంలో దాదాపు 320 మంది ఉల్లాస్ వాలంటీర్లు ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరిలో ఒక్కొక్కరు 10మంది నిరక్షరాశులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. 15 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల లోపు ఉన్న చదువురాని వారిని గుర్తించి వారికి అక్షరాలు నేర్పాలన్నారు. సాయంత్రం సమయంలో 1 గంటపాటు చదువు నేర్పాలన్నారు. రుద్రవరం మండలంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా వాలంటీర్లను కోరారు. కార్యక్రమంలో వెలుగు ఏపిఎం వసంతకుమారి, ఉపాధి ఈసీ సుబ్బన్న, వయోజన విద్య సూపర్వైజర్ ఫయాజ్ వెలుగు సీసీలు వాలంటీర్స్ సిబ్బంది పాల్గొన్నారు.ఐ

## పోలీస్ అవుట్ పోస్ట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణం ట్రావెల్స్ బంగ్లా వద్ద నూతన పోలీస్ ఔట్ పోస్ట్ ను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి మరియు గుమ్మనూరు నారాయణస్వామి కి పూలమాలలతో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఈ ట్రావెల్స్ బంగ్లా ప్రాంతం ఎక్కువగా ట్రాఫిక్ ఉండే ప్రాంతం కాబట్టి ఇక్కడ ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగిస్తూ ఉంటారు ఇక్కడే ఫిష్ మార్కెట్ మరియు మటన్ మార్కెట్ వంటివి కూడా ఉండటం వల్ల నిరంత రం ఎక్కువ ట్రాఫిక్ ఉంటుంది కాబట్టి ఇక్కడ ఒక అవుట్ పోస్ట్ ను ఏర్పాటు చేస్తే బాగుం టుందని వార్డు ఇన్చార్జి అయిన అంజి పట్టు పట్టడం జరిగింది. ఈ అవుట్ పోస్ట్ వచ్చిందంటే కేవలం పట్టు వదలని విక్రమార్కుడిలా సాధించుకున్నటువంటి అంజి కి నా హృదయపూర్వక ధన్యవాదములు అలాగే పోలీసు శాఖ వారు ప్రజల కోసం నిత్యం తమ ప్రాణాలను సైతం అడ్డుపెట్టి ప్రజలకు సేవ చేస్తుంటారు కాబట్టి వారికి రక్షణగా ఉంటుందని ఈ ఔట్ పోస్టును ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్త లు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పంచాయితీ తీర్మానంతో బొర్రా టోల్ గేట్ మూసివేత.

**సర్పంచ్ అప్పారావు వెల్లడి.**



**అనంతగిరి మండలం. అక్టోబర్ 24. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. బొర్రాగ్రామపంచాయతీ గేటువలస గ్రామంలో ఏర్పాటుచేసిన టోల్ గెట్ ను మూసివేసినట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ అప్పారావు శుక్రవారం నాడు పంచాయతీ కేంద్రంలో పంచాయతీ బోర్డు సభ్యులు. పేసా కమిటీ సభ్యుల తో సమావేశం ఏర్పాటు చేసి సభ్యుల ఆమోదంతో బొర్రా టోల్ గేట్ మూసి వేసేందుకు పంచాయతీ తీర్మానం జరిగిందని. గతంలో మండల పరిషత్ ఆధీనంలో టోల్గేట్ నిర్వహణ జరిగేదని నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయాన్ని మండల పరిషత్ ఆధీనంలోకి వెళ్లేవని ఇక అలా కాకుండా టోల్గేట్ నిర్వహణ బాధ్యత పంచాయతీ తీసుకుంటుందని తద్వారా వచ్చేఆదాయం పంచాయతీ అభివృద్ధికి ఖర్చు పెట్టడం జరుగుతుందని సర్పంచ్ అప్పారావు తెలిపారు. పంచాయతీ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

**ఆళ్లగడ్డ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్** మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు డ్రైవర్ లకు జైలు శిక్ష రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించండి. సురక్షితంగా గమ్యం చేరండి. ఆళ్లగడ్డ టౌన్ ఇన్స్పెక్టర్ యుగంధర్ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మరియు ప్రజల భద్రతను పెంపొందించేందుకు, నంద్యాల జిల్లా యస్పీ శ్రీ సునీల్ షెరాన్, ఐ పి ఎస్ ఆదేశాలమేరకు, ఆళ్లగడ్డ డీఎస్పీ శ్రీ ప్రమోద్ సూచనలతో, ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో, ఆళ్లగడ్డ పట్టణ ఎస్సై లు మరియు సిబ్బంది గత కొద్ది రోజులుగా ఆళ్లగడ్డ పట్టణం లో డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, అతి వేగంగా వాహనాలు నడిపే వాహనదారులపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన ఒక ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ రామిశెట్టి.వీరభద్రుడు మరియు ఆటో డ్రైవర్ గాలిపోతుల.సుధాకర్ లను శుక్రవారం ఆళ్లగడ్డ, జుడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు నందు హాజరు పరచగా గౌరవ మెజిస్ట్రేట్ టి.భాస్కర్ స్కూల్ బస్సు డ్రైవర్ అయిన రామిశెట్టి వీరభద్రుడు కు 14 రోజులు మరియు ఆటో డ్రైవర్ గాలిపోతుల సుధాకర్ కు 10 రోజులు జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్ మాట్లాడుతూ మోటారు వాహన చట్టాలు ప్రస్తుతం చాలా కఠినంగా ఉన్నాయని, నిభందనలు అతిక్రమించి వాహనం నడిపి పట్టుబడిన వారిపై వారి నేరానికి తగినట్లు జైలు శిక్ష, భారీ జరిమానాలు, వాహనం సీజ్, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు మొదలైన కఠిన చర్యలు తీసుకోబడతాయని, తల్లితండ్రులు కూడా మైనర్ డ్రైవింగ్ వంటివి ప్రోత్సహించవద్దని, మైనర్ డ్రైవింగ్ వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే వాహన యజమాని



మరియు తల్లితండ్రులు కూడా భాద్యులు అవుతారని హెచ్చరించారు.

# రెవెన్యూ శాఖ లో ఇష్టారాజ్యంగా అవినీతి చేస్తున్న ఒక వీఆర్ఓ..

అవినీతికి అడ్డాగా మారిన గండిపాలెం అధికారులు..

**ఉదయగిరి అక్టోబర్ 24(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామంలో కొంతమందికి కాలనీలను మంజూరు చేస్తూ అధికారులు ప్రొసీడింగ్ లిస్టును పంపడం జరిగింది.. అయితే ఇందులో ఏఎన్ఎం గా పని చేస్తూ నెలకు దాదాపు 40 వేల రూపాయల జీతాన్ని అర్జిస్తూ కేవలం సంవత్సరం ఆదాయం రెండు లక్షల 50 వేల రూపాయలు మాత్రమేనని గండిపాలెం గత విఆర్ఓ ఆదాయ ధ్రువీకరణ జారీ చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. గండిపాలెం ఆరోగ్య కేంద్ర అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఒక సీనియర్ ఏఎన్ఎం జీతం అక్షరాల 40000 రూపాయలు అని తెలియజేయడం జరిగింది ఈ లెక్కన దాదాపుగా 5 లక్షల రూపాయలు సంవత్సర ఆదాయం ఉండగా కేవలం లంచాలు మరిగిన కొంతమంది రెవెన్యూ అధికారులు తమకు ఇష్టం వచ్చినట్లుగా ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం ప్రభుత్వాన్ని మోసం చేయడమేనని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా సదరు లబ్ధిదారినీ గండిపాలెం వాస్తవ్యులు గా ఉంటూ 20 సంవత్సరాల క్రితం పెళ్లి చేసుకొని ఉదయగిరి మండలం సర్వనాబాదు గ్రామానికి వెళ్లడం జరిగింది. కానీ రికార్డ్ లలో తన ఆధార్ ని అప్డేట్ చేయకుండా ఉద్యోగ



వెసులుబాటు కొరకు మరియు ప్రభుత్వ పరంగా వచ్చే పేద లబ్ధిదారుల అవకాశాలను దోచుకుంటూ రికార్డులను ప్రభుత్వ అధికారులకు తప్పుగా చూపించడం అందుకు వెంగళరావు నగర్ సచివాలయ సిబ్బంది సహకరించడం జరిగింది. బెనిఫిసరి లిస్టులో చూపించిన విధంగా 30 సంవత్సరాల నుండి గండిపాలెం లో నివాసముంటున్నట్లు రికార్డులలో నమోదు చేయడం ఏ ప్రాతిపదికన ఏ అధికారి ధ్రువీకించారు తెలియాల్సి ఉంది. నిరుపేదలైన నిజమైన లబ్ధిదారులను కాదని లంచాలు మరిగిన అధికారులు కొంతమంది ఇలాంటి అడ్డగోలు వ్యవహారాలు చేస్తూ తమ ఇస్తాను రాజ్యంగా వ్యవహరించడం సరికాదని ఉన్నత అధికారులు విచారించి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# కర్నూలు బస్సు ప్రమా ఘటన లో 19 మృతదేహాలు గుర్తింపు

**అక్టోబర్ 24 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** ప్రమాదానికి బస్సు డ్రైవర్లు నిర్లక్ష్యం స్పష్టం గా ఉందన్న నిపుణులు ప్రమాదం జరిగిన వెంటనే బస్సు నడుపుతున్న డ్రైవర్లు పరార్ డ్రైవర్ మెయిన్ డోర్ ఓపెన్ చేసి ఉంటే మరికొన్ని ప్రాణాలు నిలిచేవి అంటున్న బాధితులు బస్సు అతివేగం,బైక్ ను ఢీ కొట్టిన వెంటనే బ్రేక్ వేయకుండా 300 మీటర్లు బైక్ ను ఈడ్చుకు వెళ్ళడం తో బైక్ పెట్రోల్ ట్యాంక్ పేలడం తో మంటలు,బస్సు లో ఇరుకైన మార్గం,అద్దాలు పగలక పోవడం ,ప్రయాణికులు నిద్రలో ఉండడం, మంటలు వేగంగా వ్యాపించడం ,కేవలం మూడు నుండి 5 నిమిషాల్లో పొగ మంటలు మొత్తం వ్యాప్తి చెందడం తో భారీగా ప్రాణ నష్టం వారం రోజుల క్రితమే రాజస్తాన్ లో కూడా స్లీపర్ బస్ పూర్తిగా కాలిపోవడం,ఇప్పుడు కర్నూల్ జిల్లా,గతంలో అనేక అగ్నిప్రమాద ఘటనలు ఈ స్లీపర్ బస్ లలో జరగడం ఇప్పుడు స్లీపర్ బస్సుల ప్రయాణం పై తీవ్ర చర్చ 2012 లోనే అగ్ని ప్రమాదాలు జరుగుతుండడం తో చైనా లో స్లీపర్ బస్ లు పై నిషేధం..ప్రపంచం లో అనేక దేశాల్లో స్లీపర్ బస్ లపై నిషేధం ఉందిస్లీపర్ బస్ లో అగ్నిప్రందం జరిగితే ప్రయాణికులు తప్పించుకునే అవకాశాలు తక్కువ..బస్ లోపల ఇరుకైన మార్గం,ఒక్క ,సీట్లు మద్య గ్యాప్ లేకపోవడం,మొత్తం స్పాంజ్, ప్యాస్టర్ ఆఫ్ ప్యారిస్, వుడ్,ఫైబర్ వంటి మంటలు సులువుగా వ్యాప్తి చెందే మెటీరియల్ తో ఇంటీరియర్



వుండడం ఫైర్ జరిగితే క్షణాల్లో పొగ,మంటలు వ్యాప్తి చెంది మొత్తం తగలబడి పోతున్నాయి కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో దగ్ధమైన బస్సులో 19 మృతదేహాలను గుర్తించారు. ఫోరెన్సిక్ బృందాలు వీటిని బస్సులో నుంచి వెలికితీశాయి. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో శుక్రవారం వేకువజామున మంటలు చెలరేగాయి. బైక్ను బస్సు ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాదం నుంచి బయటపడిన వాళ్ల వివరాలు. ఎం.సత్యనారాయణ, సత్తుపల్లి, ఖమ్మం జిల్లా, జయసూర్య, మియాపూర్, హైదరాబాద్ నవీన్ కుమార్, హయత్నగర్, హైదరాబాద్, సరస్వతీ నిహారిక, బెంగళూరు, నీలకుర్తి రమేష్, ఆయన భార్య శ్రీలక్ష్మి, కుమార్తె జస్విత, కుమారుడు అభిరామ్, కొత్తపేట, నెల్లూరు జిల్లా కాపరి అశోక్, కాపరి శ్రీహర్ష, నెల్లూరు, వీరితో పాటు మరికొందరు ఉన్నారు. వారి వివరాలు తెలియాల్సి ఉంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,

మండల టీడీపీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణం గోనాల వారి కుటుంబ సభ్యులు సుంకం అరుణ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు గుంతకల్లప్ప స్వామి కళ్యాణమండపం లో జరుగుచున్న వారి చెల్లెలి వివాహ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి నవ దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్లు మండల టీడీపీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి. ఈ వివాహ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**బాపట్ల అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలోని యం.యస్.ఆర్. కళ్యాణ మండపంలో నల్లమల్లి శ్రీనివాసరావు కుమార్తె లక్ష్మీ కళ్యాణీ జగదీష్ బాబు వివాహ మహోత్సవంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన దంపతులకు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, అభిమానం గల వ్యక్తులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదం తీవ్రంగా కలిచివేస్తోంది:

ఎమ్మెల్యే బివి



**ఎమ్మిగనూరు అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):** బస్సు ప్రమాదంమృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి.హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి,తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు.ఇలాంటి దుర్ఘటనలు మళ్లీ జరగకూడదు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందన్నారు.

## ఇటీసీ బాపట్లలో రాష్ట్రస్థాయి జిఐఎస్ శిక్షణా కార్యక్రమం ప్రారంభం



**బాపట్ల అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి కమిషనర్ మరియు పంచాయతీ రాజ్ కార్యాలయ ఆదేశాల మేరకు, ఎన్ఐఆర్డీ హైదరాబాద్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ స్థాయిలో యుక్తధారా పోర్టల్ ద్వారా జిఐఎస్ ఆధారిత ప్రణాళిక అనే అంశంపై రాష్ట్రంలోని 26 జిల్లాల సాంకేతిక సిబ్బందికి శిక్షణా కార్యక్రమం ఈటీసీ బాపట్లలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని గూగుల్ మీట్ ద్వారా వై.వి.ఎన్. షణ్ముఖ్ కుమార్, ఐ.ఎఫ్.ఎస్.ఈజిఎస్ డైరెక్టర్ మరియు మల్లెల శివప్రసాద్, అదనపు కమిషనర్ (గ్రామీణాభివృద్ధి) ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1200 మంది సాంకేతిక సిబ్బంది ఈ శిక్షణలో పాల్గొని గ్రామస్థాయిలో జిఐఎస్ ఆధారిత ప్రణాళికా విధానాలను నేర్చుకోనున్నారు. ఈ కార్యక్రమానికి ఈటీసీ బాపట్ల ప్రిన్సిపాల్ వెంకటరావు, పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయం నుండి డి. నరేంద్ర బాబు (రాష్ట్ర ప్రాజెక్ట్ మేనేజర్ ఐ అండ్ సీబీ), కె. స్వరూప రాణి (అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఈజిఎస్ ఐ అండ్ సీబీ), జె.వి. సునీల్ (ఎగ్జిక్యూటివ్ కన్సల్టెంట్ జిఐఎస్ఎస్టిఆర్టీ) మరియు ఎన్ఐఆర్డీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమాలు అక్టోబర్ 23 నుండి నవంబర్ 29 వరకు 30 బ్యాచ్లుగా కొనసాగనున్నాయి.

## ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా స్కాన్ చేసి ప్రజలకు అవగాహన కల్పించిన:

టిడిపి నాయకులు పారిశ్రామికవేత్త భాస్కర్ల చంద్రశేఖర్




**ఎమ్మిగనూరు అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):** పట్టణం లో ని పలు వైన్ షాపులు వద్ద నిర్వహించిన అక్రమ మద్యం నివారణ కొరకు ప్రజా భద్రత ప్రచార భాగంగ లో టిడిపి నాయకులు పారిశ్రామికవేత్త చంద్రశేఖర్ మాట్లాడుతూ మద్యం నాణ్యత వాటి వివరాలు ఏపీ ద్వారా స్కాన్ చేసి ప్రజలకు వివరించారు గత వైసిపి ప్రభుత్వం హయాంలో నకిలీ మద్యం విచ్చలవిడిగా అమ్మకాన్ని యూపీఐ లావాదేవీలు కూడా జరగలేదని కూటమి ప్రభుత్వంలో అమ్మకాలు పారదర్శకత్వంతో ఉన్నాయని వైసీపీ హయంలో నకిలీ మద్యం అమ్మకాలపై ప్రతి ఒక్కరిపై చట్ట ప్రకారము అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మల్లయ్య, నరసన్న గౌడ్, సోగునూరు జగదీష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు బిగ్ బాస్ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

– జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి




**అక్టోబర్ 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వైసీపీ పార్టీ ఆ పార్టీ గతంలో అసాంఘిక కార్యక్రమాలకు కేర్ ఆఫ్ అడ్రస్ అలాగే మాజీ ఎమ్మెల్యే రాచమల్లు అసాంఘిక కార్యక్రమాలకు బిగ్ బాస్ అని, గౌరవ ప్రదంగా ఉండవలసిన వ్యక్తి నన్ను ప్రవీణ్ అనే వాడు ఒక బాఫూన్ అని వ్యాఖ్యానించాడు. నీ చీకటి బాగోతాలు బయట పెడతా రాచమల్లూ అంటూ, నన్ను భాఫూన్ అన్నంత మాత్రాన నీకు ఒరిగింది ఏమిటి? సంస్కారం నేర్చుకోవాలి! నీకన్నా వ్యంగ్యంగా నేనూ మాట్లాడగాలను, కానీ మా పెద్దలు నాకు అలాంటి సంస్కారం నేర్పించలేదు. నిన్ను చూసి ఏనాడు భయపడను. రాచమల్లు ఓటమి నుండి ఇంకా రాజకీయం, సంస్కారం నేర్చుకోలేదు. ప్రొద్దుటూరు ప్రజల కోసం నేను ప్రశ్నిస్తా! విజ్ఞప్తి చేస్తా! మహర్షి స్కూల్ మీద ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశావా? డి ఎ డబ్ల్యూ కాలేజీ విషయంలో నీవు ఎమ్మెల్యే గా ఉన్నపుడు డబ్బులు చేతులు మారాయి? డి ఎ డబ్ల్యూ, మహర్షి స్కూల్ సంబంధించి ప్రొద్దుటూరు ప్రజలకు నీ పాత్ర పై ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిస్తాను. విద్యా సంస్థల కు దానం చేసిన భూములు కాజేసి నీవు నా గురించి మాట్లాడటం, త్వరలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేస్తున్న! నీ అక్రమాలు మీడియాకు చూపించి, ప్రభుత్వానికి ఫిర్యాదు చేయనున్నాను! నీవు నన్ను భాఫూన్ అన్నా చిరునవ్వుతో నీకు సమాధానం ఇస్తున్నా. ప్రతి సారి పోలీసులను ఆరోపిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం కన్నా ఇప్పుడు 60 శాతం పోలీసు వ్యవస్థ మారింది. చీకటి ఒప్పందాలు పెట్టుకొని పోలీసులపై ఆరోపణలు చేస్తున్నావు. జిల్లా ఎస్పీ కి, డీఎస్పీ లకు రాచమల్లు ఫిర్యాదు చేయవచ్చు. కానీ, నా దృష్టికి ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా నేను జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేస్తున్నా రాచమల్లు. అని వాయిస్ ఫర్ సేల్ అన్నట్టు డబ్బుల కోసం గొంతు అమ్ముకునే వాడిని ఏమంటారు? రాచమల్లు అని అంటారు! నీ చుట్టూ ఉన్నవారే గతంలో గంజాయి అమ్మారు! రిక్వెస్ట్, డిమాండ్ లేదా వార్నింగ్ ఏమైనా అనుకో మరో మారు నాపై అవాక్కులు చెవాకులు పేలరాదు.నీవు ఎందుకు ఓటమి పాలు అయ్యావో ఆత్మ పరిశీలన చేసుకో. కనీసం ప్రతిపక్షంలో లేని వైసీపీ, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రజలకు అవసరమా? అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమం

**డిజిటల్ అరెస్ట్ చట్టంలో లేదు ు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్**







**బాపట్ల అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జాతీయ సైబర్ నేరాల భద్రత అవగాహన వారోత్సవాల సందర్భంగా బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, డిజిటల్ అరెస్ట్ అనేది చట్టంలో లేదని, తెలియని లింకులు క్లిక్ చేయడం ద్వారా మోసాలకు గురవద్దని సూచించారు. సాంకేతిక యుగంలో మొబైల్, ఇంటర్నెట్ వినియోగం విస్తృతమవుతున్న వేళ సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, వీటి నుంచి రక్షణ పొందడానికి ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలని పిలుపునిచ్చారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేస్తేనే తక్షణ చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. విద్యార్థినులకు మూడు బంగారు సూత్రాలు చెప్పారు1. క్లిక్ చేసే ముందు ఆలోచించాలి, 2. షేర్ చేసే ముందు జాగ్రత్తగా ఉండాలి, 3. వ్యక్తిగత సమాచారాన్ని భద్రంగా ఉంచుకోవాలి.లోన్ యాప్‌లు, బెట్టింగ్ యాప్‌ల మోసాల నుంచి దూరంగా ఉండాలని, వీటివల్ల వ్యక్తిగత సమాచారం లీకై ఆర్థిక నష్టాలు, మానసిక ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ఉద్యోగాల పేరిట డబ్బు వసూలు చేసే మోసగాళ్ల బారిన పడకూడదని, యూపీఐ, మోసాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని విద్యార్థినులను హెచ్చరించారు.అంతేకాక, ప్రతి యువతీ యువకుడు బాధ్యతతో వ్యవహరిస్తేనే సైబర్ నేరగాళ్లకు అడ్డుకట్ట వేయగలమని ఎస్పీ సూచించారు. విద్యార్థినులతో సైబర్ భద్రత ప్రతిజ్ఞ చేయించి, పాల్గొన్న వారికి బాపట్ల పోలీస్ శాఖ తరఫున సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కాలేజీ అధ్యక్షుడు ఎం. శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ డి. వెంకయ్య చౌదరి, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. శ్రీనివాసరావు, డీఎస్పీ రామాంజనేయులు, ఎస్బీ ఇన్స్పెక్టర్ నారాయణ, పట్టణ ఇన్స్పెక్టర్ రాంబాబు, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ టి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో భారీ వర్షం.. జలమయమైన రోడ్లు



**ఎమ్మిగనూరు అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి )** :ఏమ్మిగనూరు నియోజవర్గంలో లో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రధాన రహదారులు నీటి కుంటల్లా మారాయి. వర్షాలతో సామాన్య ప్రజలు, వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మరోవైపు ఉల్లి, మిరప, వేరుశనగ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


## తుఫాను వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి**




**రాయచోటి అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి )** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా విస్తారంగా కురిసిన వర్షాలకు అన్నమయ్య జిల్లాలో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన స్థానిక సిపిఐ కార్యాలయంలో రైతు సంఘం రాయచోటి ఏరియా అధ్యక్షులు హరినాధ నాయుడుతో కలిసి మీడియాతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షానికి రైతులు సాగుచేసిన పంటలు నష్టపోయారన్నారు.జిల్లాలో కురుస్తున్న వర్షానికి నియోజకవర్గాల వారీగా దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ,ఉద్యానవన శాఖ అధికారులు పరిశీలించి నష్టపోయిన రైతులను గుర్తించి వెంటనే ప్రభుత్వానికి నివేదికలో అందజేసి పరిహారం అందేలా చూడాలన్నారు.అలాగే రైతులకు ఇన్పుట్ సబ్సిడీతో పాటు ఇన్సూరెన్స్ మంజూరు చేసి రబీ సీజన్ సాగుకు అవసరమైన విత్తనాలు,ఎరువులు 90 శాతం సబ్సిడీతో మంజూరు చేసి రైతులను కాపాడే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** కళ్యాణదుర్గం నియోజకవర్గం కుదుర్పి మండలం కుందుర్పి గ్రామానికి చెందిన సజ్జల శ్రీనివాసులు కుమారుడు సజ్జల కిషోర్ గార్లదిన్నె మండలం ముకుందాపురం గ్రామనికి చెందిన సుబ్బారాయుడు కళావతి కూతురు మానస ల వివాహం అనంతపురం జిల్లా కేంద్రం లో రజాక్ పంక్షన్ హాల్ లో అంగరంగా వైభవంగా జరిగింది.ఈ వివహానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు,శింగనమల టీడీపీ మాజీ జడ్పీటీసీ షాలిని చితంబర దొర,జెన్నే కృష్ణవేణి,ఎస్వీజీ బోర్వెల్ లక్ష్మణమూర్తి, పాలేకరి సంక్షేమ సంఘం మాజీ డైరెక్టర్ పరంధామ,గార్లదీన్నే మండల వైసీపీ సోషియల్ మీడియా కన్వీనర్ గండ్ల గంగాధర్,సజ్జల భాస్కర్,మాజీ సర్పంచ్ పెద్ద నరసింహప్ప,మల్లికార్జునప్ప,పెన్నోబులేశప్ప రామమూర్తి నాయుడు,సజ్జల దిలీప్,శరత్,మళ్ళీ,సత్తి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో విఆర్ఓ మృతి..

**సంతాపం తెలిపిన తాసిల్దార్ ,రెవెన్యూ సిబ్బంది...**



**ఉదయగిరి అక్టోబర్ 24(ప్రజా జ్యోతి)** ఉదయగిరి స్థానిక సచివాలయం బిట్టు 1, లో పనిచేస్తున్న విఆర్ఓ జాఫర్ సాహెబ్ గుండెపోటుతో మృతి చందడంతో విషాదం నెలకొంది. కొద్దిరోజులుగా అనారోగ్యంతో ఉండంగా అయినా సరే విధులకు హాజరడం తన ఆరోగ్య సైతం లెక్కచేయకుండా విధులకు సక్రమంగా హాజరు కావడం ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా ఉండేవారని స్థానిక ఉదయగిరి తాసిల్దార్ కార్యాలయం యం సిబ్బంది పేర్కొన్నారు. ఇలాంటి మంచి విఆర్ఓ కోల్పోవడం చాలా బాధాకరమని ఉదయగిరి తహశీల్దార్ సిబ్బంది చాలా బాధగా ఉందని చింతిస్తున్నారు, జాఫర్ సాహెబ్ మనసుకు ఆత్మశాంతి కలగాలని కోరుకుంటున్నారు.

## భారీ వర్షాలతో చందలూరులో ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు.



**రుద్రవరం అక్టోబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం మండలంలో గత 10 రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు చందలూరు గ్రామంలో వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరింది. చందలూరు నుంచి ఆర్ నాగులవరం వెళ్లే దారిలో ఉన్నటువంటి రాస్తా లో వర్షపు నీరు చేరడం వల్ల ఆ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. చందలూరు నుంచి ఆర్ నాగులవరం వెళ్లే దారిలో సి సి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. రోడ్డు పూర్తిగా దెబ్బ తినడంతో వర్షపు నీరు చేరుతుందని దీంతో ఇళ్లలోకి నీరు చేరడం వల్ల పాములు తేళ్లు వస్తున్నాయన్నారు. అందువల్ల అధికారులు వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## బస్సులో మంటలు చెలరేగి మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన...

**-బివిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మారెళ్ళ బోయ అంజి**

**-మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం ఇరవై లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి..**



**ప్రజా జ్యోతి పత్తికొండ** బస్సు లో మంటలు చెలరేగి మృతిచెందిన కుటుంబాలకు బివిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మారెళ్ళ బోయ అంజి పత్తికొండ పట్టణంలోని బివిఎస్ కార్యాలయంలో శుక్రవారం ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆనంతరం వారు మాట్లాడుతూ హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ కావేరి బస్సు గురువారం రాత్రి చిన్నటేకూరు దగ్గర ఘోర రోడ్డు ప్రమాదానికి గురై దాదాపు 20 మంది మృతిచెంది పలువురు తీవ్రంగా గాయపడటం చాలా బాధాకరమని అన్నారు.ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ బివిఎస్ రాష్ట్ర సమితి తరపున ఘనమైన నివాళులు అర్పిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం,శాంతి సహనం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.ఈ అకాల మరణం ఎన్నో కుటుంబాలను కుదిపేశాయి వారు పడిన దుఃఖాన్ని వర్ణించలేం అన్నారు.ప్రజలు ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం మరియు రవాణా శాఖ మరింత కఠినమైన భద్రతా చర్యలు తీసుకోని.ఇలాంటి విషాద సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కావున మరణించిన కుటుంబాల సభ్యులకు ఒక్కొక్కరికి 20,లక్షల రూపాయలు గాయపడిన వారికి ఐదు లక్షలు రూ..ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు

## వైయస్సార్సీపి ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ



**ఆళ్లగడ్డ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్** కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు మరియు మాజీ శాసనమండలి సభ్యులు శ్రీ గంగుల ప్రభాకర్ రెడ్డి మరియు మాజీ శాసన సభ్యులు గంగుల బ్రిజేంద్రరెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "వైఎస్ఆర్‌సిపి ప్రజా ఉద్యమం" పోస్టర్ ఆవిస్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆళ్ళగడ్డ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గజ్జల రాఘవేంద్ర రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కసెట్టి నాగేశ్వర రావు, కౌన్సలర్ సుధాకర్ రెడ్డి, వరప్రసాద్ రెడ్డి, ఇంటలెక్షువల్స్ ఫోరమ్ విభాగ అధ్యక్షులు డాక్టర్ శీలం సురేంద్రనాథ్ రెడ్డి, బూత్ కమిటీ విభాగ అధ్యక్షులు గూబగుండం వెంకటసుబ్బ రెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మాదం చెన్నయ, వైఎస్ఆర్‌సిపి నాయకులు యాదవాడ నరసింహా రెడ్డి, చింతకుంట రాజా రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి అధ్యాపకులు గోపిరెడ్డి భువనేశ్వర రెడ్డి కి డాక్టరేట్



**అక్టోబర్ 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** స్థానిక బొల్లవరం లో నివసిస్తున్న గోపిరెడ్డి రామచంద్ర రెడ్డి, లీలావతి ప్రథమ కుమారుడు భువనేశ్వర రెడ్డి డాక్టరేట్ పొందారు. ఇతను వాగ్దేవి కాలేజీ ఈఈఈ విభాగం లో అధ్యాపకునిగా పని చేస్తున్నాడు ఇతనికి సామాజిక సేవకు సంబంధించి మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ అండ్ కామర్స్ అఫైర్స్ కు సంబంధించిన హెల్పింగ్ భారత్ న్యూఢిల్లీ వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఇతను ఇండియన్ రెడ్ క్రాస్ జీవిత సభ్యునిగా ఉన్నారు. కడప జిల్లా డివిజనల్ రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అతని తల్లిదండ్రులు, బంధుమిత్రులు మరియు కళాశాల మేనేజ్మెంట్, అధ్యాపక బృందం, మిత్రులు అభినందనలు తెలిపారు.

## లక్ష బిల్వార్చన అయ్యప్ప స్వామి పూజలో వైసీపీ నాయకుల పాల్గొనడం




**ప్రత్తిపాడు అక్టోబర్ 24 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో మురళిరాజు సామిల్లు దగ్గర దెందుకూరి యుగంధర్ రాజా స్వామి నిర్వహించిన లక్ష బిల్వార్చన అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమం భక్తి భావపూర్వకంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ముదునూరి సీతారామరాజు పాల్గొన్నారు. అయ్యప్ప భక్తులు, స్వాములు, గ్రామ ప్రజలు, ప్రాంతీయ నాయకులు భారీ సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.

# ఐక్యరాజ్యసమితి ఏ80 80 ఆకారంలో పచ్చని పత్రాలు..

**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్)** విద్య,పచ్చని పర్యావరణం, శాంతి, సుస్థిరత,ఆర్థికాభివృద్ధి, సామాజిక వికాసం, ఆకలి లేని ప్రపంచం, మానవ హక్కుల సంరక్షణకు ఆహరహం శ్రమిస్తున్న అత్యున్నత సంస్థగా ఐక్యరాజ్యసమితి చరిత్రలో నిలిచిపోయిందని ప్రధానోపాధ్యాయురాలు వేదవతి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఐక్యరాజ్యసమితి ఏర్పడి 80 సంవత్సరములు పూర్తయిన సందర్భముగా కార్యశాల నిర్వహించారు. రెండో ప్రపంచ యుద్ధానంతరం1945 అక్టోబర్ 24న ఏర్పడిన సమితి యుద్ధాలను నివారించడంలో, పర్యావరణాన్ని పరిరక్షించడంలో, అందరికీ విద్యను అందించడంలో విశేష కృషి చేసిందన్నారు. మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న భారతదేశానికి, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన జపాన్ కు శాశ్వత సభ్యత్వం కల్పించాలని తెలిపారు. అయితే ఇప్పటికీ కొన్ని సంక్షోభాలు కొనసాగుతున్నాయని, వాటిని పరిష్కరించవలసిన బాధ్యత ఐక్యరాజ్యసమితి తీసుకోవాలని కోరారు. ఐక్యరాజ్యసమితి ఏర్పడి 80 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా 80 పత్రాలతో 80 ఆకారంలో పచ్చటి పర్యావరణమే ధ్యేయంగా ప్రాజెక్టు తయారుచేసిన




ఉపాధ్యాయులు, సామాజికవేత్త గండికోట సుధీర్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిర్మల, అరుణకుమారి, మున్వర్ అహ్మద్, బ్రహ్మారెడ్డి, రసూల్, గంగాధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పొర్లు కట్టలకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టండి...


**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్ )** పెన్నా పొర్లు కట్టలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. మండలంలోని కాగులపాడు పంచాయతీ పరిధిలో గల బాపనపాడు, జొన్నవాడ గ్రామంలో పెన్న పొర్లు కట్టలను శుక్రవారం పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో భారీగా వర్షాలు పడ్డాయని దాని వలన సోమశిల జలాశయం నిండిపోయింది అన్నారు. పెన్నా నదికి 90000 వేల నీటిని వదలడం జరిగిందన్నారు. 2021- 22 లో భారీగా వరద నీరు వచ్చి పొర్లు కట్టలు దెబ్బ తిన్నాయని దాని వలన కోవూరు నియోజకవర్గంలో గ్రామాలన్నీ మునిగి దెబ్బతిన్నాయన్నారు. ఈ విషయం తెలిసి అధికారులతో, కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే పొర్లు కట్టల తాత్కాలిక మరమతులకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ నిధులతో తాత్కాలిక మరమ్మత్తుల పనులు చేపట్టాలని సూచించారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా, పెన్నా పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మరమ్మతులు పనులు శనివారం నుంచి మొదలు పెట్టాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బత్తల హరికృష్ణ, జొన్నవాడ గ్రామ సర్పంచ్



కందికట్టు పెంచలయ్య, గొల్లనపల్లి ఉమామహేశ్వరరావు, ట్రస్టు బోర్డు మెంబర్ ముంగర సుధాకర్, గద్ది నరసింహారావు, కొత్తపట్నం వెంకటరత్నం, భద్రయ్య, బాలకోటయ్య, ఉప్పల మహేంద్ర, తాతా గోపి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడ గిరి మెడికల్ కళాశాల ప్రైవేటీకరణపే పోరాటం చేస్తాం

**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం అక్టోబర్‌బీ24ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** 28వ తేదీన జరిగే ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడగిరి బాబు ప్రత్తిపాడు లయన్స్ క్లబ్ లో పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో గిరిబాబు మాట్లాడుతూ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపే వరకు వైసిపి పార్టీ తరపున ప్రభుత్వంపై పోరాటం చేస్తామని గిరిబాబు అన్నారు. ప్రత్తిపాడు లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్తిపాడులో కోటి సంతకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెల 28వ తేదీన నియోజకవర్గంలో ప్రత్తిపాడులో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమ పోస్టర్ ను పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో గిరిబాబు ఆవిష్కరించారు. మండల కేంద్రంలో మండల కన్వీనర్ల అధ్యక్షతన ప్రజా ఉద్యమ పోస్టర్ ను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. గిరిబాబు మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గ్రామాల్లో కోటి సంతకాల కార్యక్రమాలు పార్టీ



శ్రేణులు పాల్గొని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు.

# లి గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వెంకట్రామి రెడ్డి పై గుత్తి మరియు పామిడి ఇన్చార్జ్ టిడిపి యువనేత గుమ్మనూరు ఈశ్వర్ ఫైర్

**గుత్తి అక్టోబర్ 24(ప్రజా న్యూస్ )** గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ గుత్తి పట్టణం టీడీపీ కార్యాలయం నందు కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా యువనేత గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ మొన్నటి రోజున గుత్తి పట్టణం నందు మాజీ ఎమ్మెల్యే వెంకట్రామి రెడ్డి మాట్లాడుతూ ఇన్నాళ్లు జగన్ మోహన్ రెడ్డి మోచేయి నీళ్లు తాగిన గుమ్మనూరు జయరాం ఇప్పుడు కమ్మోళ్ల మోచేయి నీళు తాగుతున్నాడని అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కి వయసు పెరిగింది కానీ బుద్ధి పెరగలేదని అలా మంచి బుద్దె ఉంటే ఇలా కులాల కుంపట్లు పెట్టరని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు కేవలం ఒకసారి మాత్రమే ఎమ్మెల్యే అయ్యారని మా నాన్న గుమ్మనూరు జయరాం మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచి ఒకసారి ఐదు సంవత్సరాల కాలం మినిస్టర్ గా పని చేసారని రాజకీయాలలో మానాన్న మీకంటే సీనియర్ అని గుర్తు చేశారు. ఇన్నాళ్లు ఏ నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి మాట్లాడిన కూడా పట్టించుకోలేదని ఈరోజు నా రాజకీయ గురువు చంద్రబాబు నాయుడు కులాన్ని అసభ్య పదజాలంతో దూషించడం చూసి తట్టుకోలేక ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగిందని ఇంకొక్కసారి అసభ్యకరమైన మాటలు మాట్లాడితే మాజీ ఎమ్మెల్యే వెంకట్రాం రెడ్డి కి గుమ్మనూరు రాజకీయం అంటే ఏంటో కచ్చితంగా చూపిస్తామని ఈరోజు నేను మాట్లాడిన మాటలకు మరి రిటర్న్ గా ప్రెస్ మీట్ పెట్టదలుచుకుంటే ఎవరైనా వైసిపి నాయకులకు చెప్తున్నా



వైసిపి కార్యకర్తలు మంచోళ్లే కానీ నాయకులకు చెప్తున్నా ఎవరన్నా గుమ్మనూరు ఈశ్వర్ తో పెట్టుకోవచ్చా అని అడిగి వాళ్ళు పెట్టుకోవచ్చు అంటే నాతో పెట్టుకోవడానికి రెడీగా ఉండడని ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు ఎవరైతే అకారణంగా మమ్మల్ని దూషించడం కానీ మాపై బురద జల్లడం కాని చేస్తే ఖచ్చితంగా వారి లెక్కలు తేలుస్తామని ఈ సందర్భంగా యువనేత గుమ్మనూరు ఈశ్వర్ వైసీపీ నేతలని హెచ్చరించారు.. తాను వైసీపీలో రాజకీయాల జోలికి వెళ్లలేదని ఇప్పుడు నారా చంద్రబాబు నాయుడు సారథంలో యువనేత నారా లోకేష్ గారితో కలిసి ఆయన్ను ఆదర్శం గా టిడిపిలో రాజకీయం చేస్తున్నానని ఈ గుమ్మనూరు ఈశ్వర్ గారు సందర్భంగా తెలిపారు..ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ మరియు మండల పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులతో సమీక్ష నిర్వహించిన మైదుకూరు ఎమ్మెల్యే



**అక్టోబర్ 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మైదుకూరు మున్సిపాలిటీ లో వర్షాలు కారణంగా పరిస్థితి పై మున్సిపాలిటీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. మున్సిపాలిటీ కమీషనర్ రంగస్వామి, అసిస్టెంట్ ఇంజనీర్ నిరంజన్ రెడ్డి మరియు సానిటేషన్ సెక్రటరీ లతో సమావేశం నిర్వహించి మున్సిపాలిటీ నందు ప్రతి రోజు చెత్త సేకరణ చేపట్టి , పారిశుద్యం సమస్యలు లేకుండా స్వచ్ఛ మైదుకూరు చేయాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు . ఈ వర్షా కాలం నందు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని, బ్లీచింగ్ పొడి క్రమం తప్పకుండా చల్లి , అపరిశుభ్ర వాతావరణం లేకుండా చూడాలని ఆదేశించారు. శానిటేషన్ సెక్రటరీ ల ద్వారా శానిటేషన్ వర్కర్ ల కి రోజు వారీ పనికి సంబంధించి ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. మైదుకూరు మున్సిపాలిటీ నందు ఎక్కడే గాని శానిటేషన్ కి సంబంధించి కంప్లైంట్స్ తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకొనబడును అని తెలిపినారు. ప్రతి రోజు మైదుకూరు మునిసిపల్ కమీషనర్ శానిటేషన్ పనులను పర్యవేక్షించి తనకి నివేదిక అందజేయాలని తెలిపారు. అలాగే మున్సిపాలిటీ నందు చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కనీస వేతనాలు సలహా కమిటీ డైరెక్టర్ దాసరి బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకి తుపాను ముప్పు

**అక్టోబర్ 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఈ నెల 27న బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా బలపడుతుందన్న భారత వాతావరణ శాఖ. ప్రస్తుతం ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం.రేపటికి బలపడే అవకాశం. వారం రోజులపాటు భారీ వర్షాలు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచన. నేడు రాయలసీమ, దక్షిణ కోస్తాకు భారీ వర్ష సూచన ఉందని వాతావరణ అధికారులు తెలియజేశారు.

## ఉల్లి రైతులకు పురుగుల మందు తప్పదా ...

**మంచి ధర వస్తుందని ఎన్నో ఆశలతో ఉల్లి సాగు చేసిన రైతుకు కన్నీరు మిగిలింది.**

**ఉల్లి రైతుకు పురుగుల మందు తప్పదా**




**ప్రజా జ్యోతి తుగ్గలి** కర్నూలు జిల్లా తుగ్గలి మండలం తుగ్గలి గ్రామంలో ఉల్లిగడ్డ సాగుచేసిన రైతు చిప్పగిరి రాము ఐదు ఎకరాలు ఉల్లిగడ్డ వేసి ఎకరాకు 80000 ఖర్చు పెట్టి ఈరోజు ఉల్లిగడ్డ ధర లేకపోవడంతో తుగ్గలి గ్రామంలోని రైతు రెండు ట్రాక్టర్ల పెట్టి పొలంలో నుంచి ఉల్లి పంటని బయటికి తరలించడం జరిగింది. మార్కెట్ ధరలు లేక కొందరు పొలాల్లోనే పంటను పశువులు గొర్రెలుకు వదిలేశారు, మరికొందరు ట్రాక్టర్ తో దున్నేశారు. ఇప్పుడు వర్షం కురుస్తూ రైతులు ఆశలపై నీళ్లను చల్లింది.తుగ్గలి మండలం చిప్పగిరి రాము చెందిన ఓ రైతు ఉల్లి దిగుబడులను గత రెండు రోజులుగా వానలు పడుతుండడంతో అవి కుళ్లిపోయాయి.వర్షాలకు దిగుబడులను మార్కెట్కు తరలించలేక రైతు చిప్పగిరి రాము పొలం గట్టుపై వదిలేశాడు. దీంతో ఉల్లిగడ్డలు మరింత కుళ్లిపోయి నష్టం వాటిల్లింది.

## భైరవకోనలో ప్రవేశం తాత్కాలికంగా నిలిపివేత....



**సీతారామపురం అక్టోబర్ 24(ప్రజా జ్యోతి న్యూస్)** నెల్లూరు - ప్రకాశం జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన, పర్యాటక కేంద్రమైన భైరవకోనలో గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వాటర్ ఫాల్స్( జలపాతం) ఉద్ధృతంగా ప్రవహిస్తుందని సి.ఎస్.పురం ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ తెలిపారు .రాష్ట్ర సుదూర ప్రాంతాల నుంచి భైరవకోనకు వచ్చే భక్తులు, అయ్యప్ప మాలధారణ స్వాములు, పర్యాటకులు భారీ వర్షాలు తగ్గేవరకు రావద్దని ఆయన సూచించారు.దైవ దర్శనం, జలపాతం ప్రవేశం వర్ష ప్రభావం తగ్గేంతవరకు తాత్కాలికంగా నిలిపివేసినట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## కర్నూలు బస్ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన... చింతల శ్రీనివాసులు



**సీతారామపురం అక్టోబర్ 24(ప్రజా జ్యోతి న్యూస్)** కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండల వాసులు ఒకే కుటుంబానికి చెందిన నాలుగు చనిపోవటం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని సీతారామపురం మండలం టీడీపీ సీనియర్ నాయకులు మరియు మండల కోఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు అన్నారు. వింజమూరు మండలం చాకలికొండ పంచాయతీకి చెందిన గోళ్ల రమేష్, గోళ్ల అనూష దంపతులు, వారి ఇద్దరు పిల్లలు మన్విష్, మన్విత్ ఈ ప్రమాదంలో దుర్మరణం చెందారు. విషాద ఘటనపై ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన నన్ను తీవ్రంగా కలిచివేసిందని,ఒకే కుటుంబం నిండుగా నష్టపోవడం హృదయవిదారకమైన విషయం అని ఆయన అన్నారు.మృతుల కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ప్రభుత్వం అన్ని విధాలుగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటుందని,మా పార్టీ కూడా వారికి అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఆ కుటుంబ సభ్యులకు ఆ దేవుడే ఓదార్పు, ధైర్యం కలగజేయాలని ఆయన ఆకాంక్షించారు.

# బాధితుల గోడు వింటుంటే గుండె తరుక్కుపోతోంది..







- ఇలాంటి పరిస్థితి మరెవరికీ రాకూడదు
- కర్నూలు బస్సు ప్రమాద బాధిత కుటుంబానికి ఎంపీ వేమిరెడ్డి పరామర్శ..!
- బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది..!
- నా తరపున 5 లక్షలు ఆ కుటుంబానికి అందిస్తా...!
- చనిపోయినవారిని తీసుకురాలేము. కానీ ఆ కుటుంబానికి అండగా ఉంటాము.

**నెల్లూరు అక్టోబర్ 24 ( ప్రజా జ్యోతి న్యూస్)** కర్నూలు రోడ్డు ప్రమాద ఘటనలో మృతి చెందిన వింజమూరు మండలం గోళ్లవారిపల్లెకు చెందిన గోళ్ల రమేష్ కుటుంబ సభ్యుల బాధ వింటే గుండె తరుక్కుపోతోందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రమాదంలో మృతి చెందిన రమేష్ తండ్రి మాల కొండయ్యను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తో కలిసి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. ఆయనకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రమాదంలో రమేష్, భార్య అనూషతో పాటు ఇద్దరు చిన్నారులు కూడా మృతి చెందటం కలచి వేసిందని చెప్పారు. ఇలాంటి పరిస్థితి మరెవరికీ రాకూడదు అని అన్నారు. కోల్పోయిన వ్యక్తిని తిరిగి తీసుకురాలేమని కానీ ఆ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో అయినా తప్పకుండా తాము సహాయం చేసేందుకు ముందుంటామని వెల్లడించారు. మాల కొండయ్యను చూస్తుంటే గుండె బరువెక్కుతోందని చెమర్చిన కళ్ళతో చెప్పారు. ప్రభుత్వం కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి తాము ఆర్థిక సహాయం చేయగలమని, కానీ ఆ కుటుంబానికి మానసిక ధైర్యం ఊరి ప్రజలు అందించాలన్నారు. బస్సు యాజమాన్యాలు ఇలాంటి విషయంలో తప్పకుండా దృష్టి సారించాలన్నారు. బస్సుల ఫిట్నెస్, డాక్యుమెంట్స్, అనుమతులు తప్పకుండా ఉండాలన్నారు. నిందితులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, ఉదయగిరి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం





- నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలకు సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ
- నియోజవర్గంలో బాధితుల కొరకు మంజూరైన రూ. 23,40,599
- ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి , మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి , మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలో వివిధ మండలాల్లో ఈ మధ్య కాలంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలకు వైద్య ఖర్చుల నిమిత్తం ,చికిత్స పొందుతూ మరణించిన వారి కుటుంబాలకు సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను ఆమె అందజేశారు. ఈ మేరకు కూన ప్రమీల స్వయంగా లబ్ధిదారుల కుటుంబాల ఇంటి వద్దకు వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. నియోజకవర్గ మొత్తంగా మంజూరైన రూ. 23,40,599 ఆర్థిక సహాయాన్ని ఆమె అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతీ కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినప్పటికీ కష్టాల్లో ఉన్న ప్రతీ కుటుంబానికి పెద్ద కొడుకు వలె సీఎం చంద్రబాబు ఆదుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న చికిత్స పొందుతూ మరణించిన వారికి ఆర్థిక సహాయం అందించేందుకు ఎమ్మెల్యే కూన రవికుమార్ ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు , ఎమ్మెల్యే కూన రవికుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొదలవలస రమేష్ టిడిపి మండల అధ్యక్షులు నూకరాజు పట్టణ అధ్యక్షులు సంపత్ రావు మురళీ మున్సిపల్ మాజీ చైర్మెన్ తమ్మినేని గీత తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# వర్షపు నీటి నిలువలు డ్రైనేజీ అడ్డంకులు తొలగిస్తూ ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు.

**శిరివెళ్ల అక్టోబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్** శిరివెళ్ల మండల కేంద్రంలోని పలు కాలనీలలో శుక్రవారం :వర్షపు నీటి నిలువలను డ్రైనేజీ సరఫరాకు అడ్డంకిగా మారిన వ్యర్థాలను తొలగించినట్లు శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ ఈవో అశ్విని కుమార్ తెలిపారు. అధిక వర్షాల కారణంగా డ్రైనేజీ నీరు వర్షపు నీరు కలిసి ఏకమై కాలువలు పొంగిపొర్లుతుండగా టిడిపి నేత బిసి ఫీదా హుస్సేన్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో మురికి నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చేసినట్లు పేర్కొన్నారు. డ్రైనేజీ కాలువలలో పేరుకుపోయిన కాలుష్యాన్ని తొలగిస్తూ పలు వార్డులలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని జెసిబి యంత్రం వెళ్లలేని చోట పదిమంది పారిశుద్ధ్య కార్మికులతో పనులు చేపడుతున్నామని ఈ సందర్భంగా ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా నివాస ప్రాంత ప్రజలు సహకరించాలని కోరారు. డ్రైనేజీ కాలువల్లో ఆటంకం లేకుంటే మురికి నీటి నిలువ ఉండదని దుర్వాసన లేకుండా దోమలు ఉత్పత్తి జరగకుండా అరికట్టవచ్చని తెలియజేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని పరిసరాల పరిశుభ్రతకు వ్యక్తిగత శుభ్రతకు ప్రతి కుటుంబం కట్టుబడి ఉండాలని వర్షాకాలంలో అంటూ వ్యాధులకు గురి కాకుండా గ్రామ ప్రజలు సురక్షితమైన నీరు శుభ్రమైన ఆహారం తీసుకుంటూ దోమతెరలు వాడుతూ ఆరోగ్య మేలుకువలు పాటించాలని ఈవో అశ్విని కుమార్ సూచించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** కళ్యాణదుర్గం నియోజకవర్గం కుదుర్పి మండలం కుందుర్పి గ్రామానికి చెందిన సజ్జల శ్రీనివాసులు కుమారుడు సజ్జల కిషోర్ %షవవం౦% గార్లదిన్నె మండలం ముకుందాపురం గ్రామనికి చెందిన సుబ్బారాయుడు కళావతి కూతురు మానస ల వివాహం అనంతపురం జిల్లా కేంద్రం లో రజాక్ పంక్షన్ హాల్ లో అంగరంగా వైభవంగా జరిగింది.ఈ వివహనికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు,శింగనమల టీడీపీ మాజీ జడ్పీటీసీ షాలిని చితంబర దొర,జెన్నే కృష్ణవేణి,ఎస్విజీ బోర్వెల్ లక్ష్మణమూర్తి, పాలేకరి సంక్షేమ సంఘం మాజీ డైరెక్టర్ పరంధామ,గార్లదీన్నే మండల వైసీపీ సోషియల్ మీడియా కన్వీనర్ గండ్ల గంగాధర్,సజ్జల భాస్కర్, మాజీ సర్పంచ్ పెద్ద నరసింహప్ప,మల్లికార్జునప్ప,పెన్నోబులేశప్ప రామమూర్తి నాయుడు, సజ్జల దిలీప్,శరత్,మళ్ళీ,సత్తి తదితరులు పాల్గొన్నారు.




## మునిగిన ఆశలు, తడిసిన కన్నీళ్లు.....

మంగలి కట్ట కాలనీ వాసులు ఆవేదన...



**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్)** బుచ్చి మున్సిపల్ పరిధిలోని మంగలి కట్ట హౌసింగ్ కాలనీ నిన్న అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి నీట మునిగింది, కాలనీలో ఇళ్లలోకి వరద నీరు చేరి రోడ్లు, వీధులు చెరువులను తలపించగా, ప్రజలు రాత్రంతా భయాందోళనల్లో గడిపారు.ఈ కాలనీ తక్కువ ఎత్తులో ఉండటంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వస్తున్న నీరు ఇక్కడే నిలిచిపోతూ. ఫలితంగా వందలాది ఇళ్లు నీటిలో చిక్కుకున్నాయి.కనీసం త్రాగునీరు వీధిదీపాలు కూడా లేకుండా అలమటిస్తున్నామని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు, నాయకులు చుట్టం చూపుగా వస్తున్నారే తప్ప పరిష్కారం నోచుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు చెరువుల్ని తలపిస్తున్నాయని, నీరు వెళ్లే మార్గాలు మూసుకుపోవడం వల్లే ఈ స్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు.వర్షం పడ్డ ప్రతిసారి ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుందని కాలనీ ప్రజలు బాధను వ్యక్తం చేస్తున్నారు అధికారులు నాయకులు శాశ్వత పరిష్కారం కోసం స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మిద్దే వారి వివాహ వేడుకలో బీఎస్పీ పార్టీ మండల నాయకుడు యం రామాంజనేయులు



**అనంతపురం జిల్లా గుత్తి** మండలం ఊటకల్ గ్రామంలో గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మిద్దె ఓబులేష్ ఆహ్వానం మేరకు అన్న మిద్దె పెద్దబందన్న కుమారుడు నవీన్ కుమార్ మధుమతి లా వివాహ వేడుకలకు పాల్గొన్న బీఎస్పీ పార్టీ నాయకుడు యం రామాంజనేయులు మిద్దె ఓబులేష్ స్నేహితులు ఆదినారాయణ రాజు నరసింహులు రంగా మిద్దె రంగా వారు బంధుమిత్రులు నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది

## మైదుకూరు పట్టణం లో విస్తృతంగా వాహనాల తనిఖీలు



**అక్టోబర్ 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** స్వయంగా వాహనాల తనిఖీ చేపట్టిన డిఎస్పీ రాజేంద్ర ప్రసాద్. మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనాలను తనిఖీ చేపట్టిన అధికారులు. మైనర్ డ్రైవింగ్ కు పాల్పడుతున్న వారికి కౌన్సిలింగ్. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్న డిఎస్పీ. మైదుకూరు పట్టణం లో విశ్రుత వాహన తనిఖీ చేపట్టిన సీఐ రమణా రెడ్డి. మైదుకూరు మార్కెట్ కూడాలి లో వాహన తనిఖీ చేపట్టిన ఎస్ ఐ చిరంజీవి. బైపాస్ లో వాహనాలు తనిఖీ చేపట్టిన ఎస్ ఐ సుబ్బారావు.

## గురుకుల పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన బద్వేల్ ఎమ్మెల్యే



**గోపవరం అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్)** శుక్రవారం నాడు గురుకుల పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసిన బద్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి డా.దాసరి సుధఈరోజుమడకలవారిపల్లె నందు ఉన్న బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు విద్యార్థినుల కు అందిస్తున్న భోజనం నాణ్యత ను పరిశీలించి అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేయడం జరిగింది విద్యార్థినులతో ముఖాముఖిగా అడిగి మీకు సమస్యలు ఏమైనా ఉన్నాయా భోజనం బాగా పెడుతున్నారా,బోధన లో ఏమై నా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకోవడం జరిగింది బాగా చదువుకొని మన నియోజకవర్గానికి మన ప్రాంతానికి మంచిపేరుతీసుకు రావాలని విద్యార్థినులకు చెప్పడం జరిగింది విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించడం తో పాటు,నాణ్యమైన విద్యను కూడా అందించాలని ఉపాధ్యాయులకు వార్డునులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి,గోపవరం యం.పి.టి.సి శ్రీమతి సరస్వతి,సర్పంచ్ శ్రీమతి లక్ష్మీదేవి పాల్గొన్నారు

## కర్నూలు బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే




**అక్టోబర్ 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఈరోజు తెల్లవారుజామున కర్నూలు జిల్లా, చిన్నటేకూరు వద్ద హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ బస్సు ప్రమాదంలో అనేకమంది మృతి చెందడం తీవ్ర ఆవేదన కలిగించిందని, ఈ ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడుని ప్రార్థిస్తున్నాను. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నానని ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి తెలియజేశారు.

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోన రఘుపతి గళం

ప్రజా డబ్బు ప్రజలకే ప్రయోజనం చేకూరాలి

ప్రైవేటీకరణ యత్నాలకు వ్యతిరేకంగా 28న బాపట్లలో ర్యాలీ




**బాపట్ల, అక్టోబర్ 24 (ప్రత్యేక ప్రతినిధి)** ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజా ప్రయోజనాలకే కట్టుబడి పనిచేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పిలుపునిచ్చారు. బాపట్లలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు చేసిన వాగ్దానాలు నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని తెలిపారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలన్న ప్రభుత్వ యోచనను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం వద్దు... ప్రభుత్వమే నిర్మించాలని చెప్పారు. ప్రజా డబ్బును పారదర్శకంగా వినియోగించే దిశగా అధికార యంత్రాంగం కృషి చేయాలని సూచించారు. జనాభా పెరుగుదల, పట్టణాభివృద్ధి, యువత ఉపాధి వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో రాజకీయ ప్రయోజనాలకన్నా ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం పోస్టర్‌ను కోన రఘుపతి ఆవిష్కరించారు. ఈనెల 28వ తేదీన బాపట్ల నియోజకవర్గంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, బాపట్ల మండల అధ్యక్షుడు మరుప్రోలు కొండల రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య, వికలాంగుల విభాగం అధ్యక్షుడు చల్ల రామయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జోగి రాజా, కూనపురెడ్డి అవినాష్ నాయుడు, అడే చందు, సమ్మెట వెంకటేశ్వర్ రెడ్డి, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, శాయిల మురళి, తన్నీరు అంకమ్మరావు, పుష్పరాజ్యం, నర్రవుల వెంకటరావు, బడుగు ప్రకాష్, కటికల యెహోషువ తదితరులు హాజరయ్యారు.

## తాడిపూడి స్టాక్ నుండి తెలంగాణ రిజిస్ట్రేషన్ గల వాహనంలో ఇసుక తరలిస్తున్న లారీ ని తనిఖీ చేసిన జిల్లా మైనింగ్ అధికారి






**తాళ్లపూడి,అక్టోబర్ 24, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో ఏలూరు జిల్లాకు కేటాయించిన ఇసుక స్టాక్ పాయింట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన మైనింగ్ అధికారి ఫణి భూషణ్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ తనిఖీలో భాగంగా లారీలను చెక్ చేయడం జరిగిందని తెలంగాణ రిజిస్ట్రేషన్ చెందిన టి ఎస్ 39 టి 6459 నెంబర్ గల లారీని ఆపి చెక్ చేయడం జరిగిందని అన్నారు. తాడిపూడి స్టాక్ పాయింట్ నుండి నూజివీడు దగ్గర మీర్జాపురం స్టాక్ పాయింట్ కు వెళ్తున్నట్లు డ్రైవర్ తెలిపాడని, అసలు స్టాక్ పాయింట్ కి వెళ్తుందా లేదా అని నిర్ధారణ అయ్యేవరకు లారీని అదుపులో తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ మధ్యకాలంలో ఆంధ్ర నుంచి తెలంగాణకు అనేక మార్గాల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేస్తూ అనేక లారీలు పట్టుబడిన సందర్భాలు ఉన్నాయి

## బుగ్గవంక ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి..







**చింతకొమ్మదిన్నె అక్టోబర్ 24(ప్రజా జ్యోతి న్యూస్)** కమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు పుత్తా చైతన్య రెడ్డి శుక్రవారం బుగ్గవంక ప్రాజెక్టు నుండి 500 క్యూ సెక్కుల నీటిని చెరువులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చైతన్య రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం బుగ్గవంక ప్రాజెక్టులో ఇన్‌ఫ్లో 1600 క్యూ సెక్కులు, ఔట్‌ఫ్లో 500 క్యూ సెక్కులుగా ఉంది. రైతుల సాగునీటి అవసరాలకూ, ప్రజల త్రాగునీటి అవసరాలకూ ప్రాధాన్యం ఇచ్చి నీటిని విడుదల చేస్తున్నాం. సకాలంలో వర్షాలు కురవడంతో ఎక్కడా నీటి కొరత లేదు అని తెలిపారు. అలాగే ఎడమ కాలువ ద్వారా ఇప్పెంట, నక్కలకుంట, చింతకొమ్మదిన్నె చెరువులకు, కుడి కాలువ ద్వారా రెడ్డి చెరువుకు నీరు చేరనున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రైతులకు నిజమైన మేలు జరుగుతుంది అనడానికి ఈ నీటి విడుదల నిదర్శనం. రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్కూల్ పిల్లలకు తప్పిన పెను ప్రమాదం

60 మంది పిల్లలను కాపాడిన.

స్థానికులు... బస్సు డ్రైవర్

**గోపవరం అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్)** శుక్రవారం నాడు గోపవరం మండలం సంద్రపల్లి చెరువుకట్ట వద్ద మహేశ్వర్ రెడ్డి స్కూలు వ్యాను బద్వేల్ కు వస్తూ సైడు గా వరగడంతో అప్రమత్తమైన డ్రైవర్ స్కూల్ వ్యాన్ ఆపి స్థానికుల సహాయంతో విద్యార్థులను కిందకు దించాడు. ప్రమాదం జరిగే సమయంలో బస్సులో సుమారు 60 మంది విద్యార్థులు ఉన్నట్లు వారు తెలిపారు. కట్టపై వ్యాను ఒరిగితే విద్యార్థులంతా చెరువులో పడేవారని స్థానికులు తెలిపారు. ఈ విషయం తెలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న రూరల్ ఎస్సై శ్రీకాంత్ వారి సిబ్బంది స్కూల్ పిల్లలకు ఎటువంటి ప్రమాదం లేదని అందరూ క్షేమంగా ఉన్నారని తెలిపిన రూరల్ ఎస్సై శ్రీకాంత్ జెసిబి సహాయంతో స్కూల్ బస్సును బయటకు తీశారు తరువాత చిన్నారుల సురక్షితంగా వారి గ్రామాలకు తరలించారు



## ప్రయాణికులకు విజ్ఞప్తి దయచేసి వినండి మీనెత్తి పగలడం ఖాయం.....

హెల్మెట్ ధరించి మాత్రమే బస్టాండ్ కు రండి.....

అనుక్షణం భయం... భయం... బస్టాండ్ లో స్లాబ్ పెచ్చులు ఊడి ప్రయాణికుల మీద పడుతుందని భయాందోళన.....

బస్టాండ్ అద్వాన స్థితి అధికారులకు ఎందుకు కనబడడం లేదు....?

ప్రజా ప్రతినిధులు, ఉన్నత స్థాయి ప్రభుత్వ అధికారులు బస్సు ప్రయాణం చేయరు గనుక బస్టాండ్ శిథిలావస్థ స్థితిలోవున్న పట్టించుకోరా.....?




**గూడూరు అక్టోబర్ 24(ప్రజా జ్యోతి న్యూస్)** తిరుపతి జిల్లా, గూడూరు బస్టాండ్ పటిత్వం కోల్పోయి స్లాబ్ పెచ్చులు ఊడిపడి నెత్తి ఎక్కడ పగులుతుందో అని భయం భయంగా బస్టాండ్ బయటే బస్సు కోసం ఉంటున్నారు. .బతుకు జీవన పోరాటంలో అనేక మంది ప్రయాణికులు ఈ బస్టాండ్ నుండి ప్రయాణిస్తూ ఉంటారు.... కానీ బస్టాండ్ లో స్లాబ్ పెచ్చులు ఊడిపడి అసలు బ్రతికే లేకుండా పోతుందేమో అని భయపడుతున్నారు. అనునిత్యం గూడూరు బస్టాండ్ కి వందల సంఖ్యలో బస్సులు, వేల సంఖ్యలో ప్రయాణికులు వస్తూ ఉంటారు..బస్టాండ్లో పెచ్చులూడి ఎక్కడ నెత్తిన పడుతుందో, ఏ క్షణం ఏం జరుగుతుందో అర్థం కాని అయోమయ స్థితిలో గూడూరు పరిసర ప్రాంత ప్రజలు..ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి గూడూరు బస్టాండ్ బాగు చేస్తారో.... లేదా గాలికి వదిలేస్తారో వేచి చూద్దాం.

## ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అత్యవసర సమావేశం



**అక్టోబర్ 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఎమ్మార్పీఎస్ (మంద కృష్ణ మాదిగ వర్గం) మండల కమిటీ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ మీద జరిగిన ఘటన నేపథ్యంలో నిరసనగా నవంబర్ 1వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహింపతల పెట్టామని సమావేశ సారాంశంగా పాల్గొన్న జిల్లా కార్యవర్గం మండల కార్యవర్గం సభ్యులు తెలియజేశారు. ఈ సమావేశంలో మానికింది వెంకటేష్ మాదిగ, జిల్లా అధ్యక్షులు, మండల నాయకులు బాలయ్య మాదిగ, పట్టణ అధ్యక్షులు ఓబులేసు మాదిగ, ఆవుల రాజా మాదిగ, గ్రామ కమిటీ అధ్యక్షులు చెవుల భాస్కర్ మాదిగ, ఇతర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



**ఎమ్మిగనూరు అక్టోబర్ 24(ప్రజా జ్యోతి ):**పట్టణంలోని వివర్స్ కాలనీలో విద్యుత్ షాక్ తగిలి ఓ యువకుడు మృతి చెందారు. స్థానికుల వివరాల మేరకు.. వెల్డింగ్ షాపు ఓపెన్ చేస్తుండగా నజీర్ (18) అనే యువకుడు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురయ్యాడు. స్థానికులు ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే నజీర్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.

## సిద్దేశ్వరం ఆలయ ప్రాంతాలను పరిశీలించిన ఆర్ఐ సుభాని...



**సీతారామపురం అక్టోబర్ 24(ప్రజా జ్యోతి న్యూస్)** మండలంలో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మండల వ్యాప్తంగా పలుచెరువులు, వాగులు, వంకల్లో నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఈ సందర్భంగా సీతారామపురం రెవిన్యూ ఇన్స్పెక్టర్ సుభాని మరియు విఆర్ఓ బాలు తో కలిసి దేవమ్మచెరువు లోతట్టు ప్రాంతాలను, వాగులను, శ్రీ ఘటిక సిద్దేశ్వరం ఆలయానికి వెళ్లే మార్గాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు ఆయన పలు సూచనలు చేశారు. ముఖ్యంగా విద్యుత్ స్తంభాలకు, పురాతన గోడలకు, నీటి కుంటలకు దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. రానున్న రెండు రోజుల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

## బాపట్ల: జల సంధి వివాదంపై కలెక్టర్, ఎస్పీ స్పష్టత




**బాపట్ల అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఈపురుపాలెం రొంపేరు జల సంధి వివాదంపై ఏర్పాటైన కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ మత్స్యకారులకు మేలు కలిగేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చట్టం, నిబంధనల ప్రకారం న్యాయం జరిగేలా చూసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని, భూలెక్కల పరిశీలన, సర్వే తదితర నివేదికల ఆధారంగా త్వరగా పరిష్కారం చేయాలని కలెక్టర్ సూచించారు. వెంటక్రావు వ్యక్తి వాదనను న్యాయస్థానం సూచన మేరకు పరిశీలిస్తామని, రాళ్ల తొలగింపు, డ్రెజింగ్ వర్క్ చేపట్టేలా జిల్లా సంయుక్త కలెక్టర్ ను విచారణ అధికారిగా నియమిస్తామని పేర్కొన్నారు. మత్స్యకారుల్లో ఖాళీ ఉన్న యువతకు వృత్తి నైపుణ్య శిక్షణలు అందించి ఉపాధి కల్పిస్తామని, మంజూరైన ఫిషింగ్ జెట్టి త్వరలో నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటామని కూడా తెలిపారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు మత్స్యకారులు చట్టాలకు లోబడి మెలగాలని, అధికారులకు సహకరిస్తే మేలు జరుగుతుందని, అనుమతి లేకుండా రాస్తారోకోలు చేయకూడదని సూచించారు. సమావేశంలో డి.ఆర్.ఓ. జి. గంగాధర్ గౌడ్, చీరాల, బాపట్ల ఆర్డీవోలు, మత్స్యశాఖ, జల వనరుల శాఖ అధికారులు, పోలీస్ అధికారులు, కమిటీ మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com